www.vishalabharati.com
epaper:vishalabharati.com

విశాల భారతి

తెలుగు దినపత్రిక

బుధవారం,12, 06, 2024
హైదరాబాద్

సంపుటి: 2 సంచిక: 240

విమాన ప్రమాదంలో ... మాలవీ ఉపాధ్యక్షుడు దుర్మరణం

మరో 9 మంది మృతి

2

మూడు రాజధానుల .. ఆట ముగిసింది

- ఇక నుంచి ఏపీ క్యాపిటల్ అమరావతి
- తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు

▶ వివరాలు 2 లో..

2

కేబినెట్ మంత్రులకు ల్యాండ్ క్రుయిజర్లు

- ఆర్థిక పరిస్థితి బాగాలేదంటూ ఈ ఖర్చు ఏమిటంటూ నెటిజన్ల కామెంట్లు

2

చిన్న లిఫ్టుల అభివృద్ధిపై ప్రభుత్వం ఫోకస్

- తక్కువ సమయంలో ఎక్కువ ఆయకట్టు నీరందించేలా చర్యలు

రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

రామోజీ గ్రూప్ ఛైర్మన్, దివంగత రామోజీరావు కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగా ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మంగళవారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మల్‌రెడ్డి రాంరెడ్డి, మధుసుధన్ రెడ్డిలు రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లారు. రామోజీ గ్రూప్ ఛైర్మన్ రామోజీరావు చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. రామోజీరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని ఈనాడు ఎండీ కిరణ్, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, రామోజీ ఫిల్మ్ సిటీ ఎండీ విజయేశ్వరితో పంచుకున్నారు. రామోజీరావు వ్యక్తి కాదు, వ్యవస్థ అని, ఆయనకు ప్రత్యామ్నాయం లేదన్నారు. రామోజీ చూపిన మార్గంలో వారి కుటుంబ సభ్యులు, సంస్థలు ప్రజల తరఫున నిలబడాలని ఆకాంక్షించారు. రామోజీ రావు ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు.

ప్రియాంక పోటీ చేస్తే...

2

మోడీ ఓడేవారు

ఇండీ కూటమి ఐకమత్యంతో పోరాడింది

- సామాన్యులను విస్మరించి పెట్టుబడిదారులకు మోడీ ప్రాధాన్యం
- అమేఠీ, రాయ్ బరేలీలో హస్తం పార్టీకి చారిత్రాత్మక విజయం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

ఈ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రియాంకగాంధీ పోటీ చేసి ఉంటే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓడిపోయేవారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కనీసం రెండు, మూడు లక్షల ఓట్ల తేడాతో తన సోదరి చేతిలో పరాజయం పాలయ్యేవారని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో నిర్వహించిన ప్రత్యేక సభలో పాల్గొన్న రాహుల్, ప్రియాంక గాంధీలు..

విశాలభారతి,స్టేట్ బ్యూరో :

కేసీఆర్‌కు... బిగ్ షాక్

విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో నోటీసులు

- 15 వరకు వివరణ ఇవ్వాలని కోరిన జస్టిస్ నరసింహారెడ్డి
- విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై కొనసాగుతున్న ఎంక్వైరీ
- కమిషన్‌కు మూడు నెలల సమయం

విశాలభారతి,స్టేట్ బ్యూరో :

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల హడావుడి ముగియటంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అక్రమాలపై రేవంత్ సర్కార్ ఫోకస్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లు, గొర్రెల స్కామ్, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలపై విచారణ వేగవంతం చేసింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి, యాదాద్రి, ఛత్తీస్‌ఘడ్ విద్యుత్ కొనుగోలు విషయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు జారీ అయ్యాయి. విద్యుత్ అంశాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో నిజనిర్ధారణ కోసం వేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్

▶ మిగతా 2 లో..

2

- ఎంపిక చేసిన బీజేపీ హైకమాండ్
- శాసనసభాపక్ష నేతగా ఎంపిక
- డిప్యూటీ సీఎంలుగా కేవీ సింగ్ దేవ్, ప్రవతి పరిడా
- నేడు ప్రమాణస్వీకారం

ఒడిశా సీఎంగా మోహన్ చరణ్ మాఝీ

హోటల్ యజమానులూ.. బీ కేర్ ఫుల్!

కల్తీ ఆహారం దొరికితే.. కఠిన చర్యలు

- ❑ నాణ్యమైన ఆహారం అందించాలి
- ❑ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి
- ❑ తెలంగాణ స్టేట్ హెూటల్స్ అసోసియేషన్, నేషనల్ రెస్టారెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి దామోదర రాజనర్సింహ

విశాలభారతి,స్టేట్ బ్యూరో :

ఆహారం కల్తీ చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో 'తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం - కమిషనర్ ఫుడ్ సేఫ్టీ' ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ స్టేట్ హెూటల్స్ అసోసియేషన్, నేషనల్ రెస్టారెంట్స్ అసోసియేషన్, ఆయిల్ మర్చంట్

....మిగతా 2 లో

ఆహారం కల్తీ చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని వివిధ అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు.హెూటల్స్ యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

విశాల భారతి
GENERAL NEWS
Vishalabharathi Telugu Daily
www.vishalabharathi.com
epaper: vishalabharathi.com
జనరల్ న్యూస్

బుధవారం
12,06,2024
హైదరాబాద్

ప్రియాంక పోటీ చేస్తే.. మోడీ ఓడేవారు

విశాలభారతి,స్టేట్ బ్యూరో : ఈ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రియాంకగాంధీ పోటీ చేసి ఉంటే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓడిపోయేవారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కనీసం రెండు, మూడు లక్షల ఓట్ల తేడాతో తన సోదరి చేతిలో పరాజయం పాలయ్యేవారని చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో నిర్వహించిన ప్రత్యేక సభలో పాల్గొన్న రాహుల్, ప్రియాంక గాంధీలు.. లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. "పార్లమెంటులో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి బలాన్ని తగ్గించేందుకు రాయ్‌బరేలీ, అమేఠీలతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లో 'ఇండియా' కూటమి పార్టీలన్నీ ఐకమత్యంతో పోరాడాయి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల్లో మెరుగైన ఫలితాల విషయంలో అహం ప్రదర్శించబోమని, ప్రజాప్రయోజనాల కోసం కృషి చేస్తామని తెలిపారు. అయోధ్య రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమంలో సామాన్యులను విస్మరించి.. పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులకే మోదీ ప్రాధాన్యం ఇచ్చారని.. అందుకే అక్కడ బీజేపీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు.

చరిత్రాత్మక విజయం కట్టబెట్టారు: ప్రియాంక అమేఠీ, రాయ్‌బరేలీల్లో హస్తం పార్టీకి ప్రజలు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఈ రోజు దేశమంతా అవధ్ (అయోధ్య) వైపు చూస్తోందని.. స్వచ్ఛమైన, అంకితభావంతో కూడిన రాజకీయాలు అవసరమనే సందేశాన్ని ఈ ప్రాంతం చాటిచెప్పినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో రోజూ రెండు, మూడు గంటలు మాత్రమే నిద్రకు కేటాయించి, మిగతా సమయంలో పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యానని చెప్పారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ శ్రేణుల సమన్వయంతోనే యూపీలో భారీ విజయాలను నమోదు చేసినట్లు చెప్పారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కంచుకోటలైన రాయ్‌బరేలీ నుంచి రాహుల్‌గాంధీ, అమేఠీ నుంచి కిశోరీలాల్ శర్మ గెలుపొందిన విషయం తెలిసిందే. అయోధ్య క్షేత్రం ఉన్న ఫైజాబాద్‌లో కమలం అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ లల్లూ సింగ్‌పై ఎస్పీ దళిత నేత అవధేశ్ ప్రసాద్ విజయం సాధించారు. మరోవైపు.. యూపీలోని మొత్తం 80 స్థానాల్లో ఎస్పీ 37, కాంగ్రెస్ 6 సీట్లు సాధించాయి. భాజపా 33 స్థానాలకే పరిమితమైంది.

చిన్న లిఫ్టుల అభివృద్ధిపై ప్రభుత్వం ఫోకస్

విశాలభారతి,స్టేట్ బ్యూరో : రాష్ట్రంలో పాక్షికంగా ఉన్న చిన్న లిఫ్టుల అభివృద్ధికి ప్రభుతం కృషి చేస్తుందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో నీటిపారుదల శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. పెద్ద లిఫ్టులకు అయ్యే లక్షల కోట్ల వ్యయం కన్నా కింది స్థాయిలో ఉండే లిఫ్టులకు ఖర్చు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని వివరించారు. చిన్న లిఫ్టుల కింద దాదాపు ఆరు లక్షల ఎకరాలు సాగు భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. కృష్ణ, గోదావరి, మూసీ, పాలేరు నదులపై ఉన్న లిఫ్టులతో పాటు సాగర్ లాంటి కాలువలపై ఉన్న లిఫ్టులను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టకు నీరు

పాక్షికంగా ఉన్న లిఫ్టులపై అధికారులు నివేదికలు తయారుచేసి ప్రణాళికలు సిద్ధం చేయలనున్నారు. తక్కువ ఖర్చు, సమయంలో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించేలా లిఫ్టులు ఎలా కట్టాలో అందరూ కలిసి ఆలోచించాలని తెలిపారు. అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న లిఫ్ట్ ఆపరేటర్లను పొరుగు సేవల పద్ధతిలో నియమిస్తామని తెలిపారు. కోదాడ, హుజుర్నగర్ నియోజకవర్గంలోని అన్ని లిఫ్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సమావేశంలో చర్చించారు. ఇకపై రైతుల పంటసాగుకు ఎలాంటి నీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

మూడు రాజధానుల ఆట ముగిసింది

విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ : అందరి సహకారంతో బుధవారం రోజున ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నానని తెలుగుదేశం అధినేత చంద్రబాబు అన్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీ సహా వివిధ ఎన్డీయే పక్షాల నేతలు వస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు ఇచ్చేందుకు మోదీ, అమిత్ షా అంగీకరించారని చెప్పారు. తమకు లభించింది విజయం కాదు, ప్రజలకు సేవ చేసే బాధ్యత అని చంద్రబాబు పేర్కొన్నారు. పేద ప్రజల జీవితాలు మార్చే దిశగా కృషి చేసి వారికి తమపై ఉన్న నమ్మకాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. శిథిలమైన రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టుకుందామని పేర్కొన్నారు. రేపనేది లేదనట్లు జగన్ అహంకారంతో ప్రవర్తించిన తీరు అందరికీ కేస్ స్టడీ అని అన్నారు. తప్పు చేసిన వారిని చట్టపరంగా శిక్షిద్దాం కానీ కక్ష, ప్రతీకారాలు మనకొద్దని చంద్రబాబు స్పష్టం చేశారు. 5 సంవత్సరాలు నానా ఇబ్బందులు పడ్డ ప్రజలు కూటమిని నమ్మి అధికారాన్ని ఇచ్చారని చంద్రబాబు తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర సహకారం అవసరం

అందరి సహకారంతో బుధవారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నానని, కార్యక్రమానికి ప్రధాని మోదీ, ఎన్డీయే నేతలు హాజరవుతున్నారని చంద్రబాబు తెలిపారు. సమష్టిగా ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర సహకారం అవసరమని, రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తామని కేంద్ర నేతలు చెప్పారని తెలిపారు. 14 ఏళ్లుగా సీఎంగా, 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నానని గుర్తు చేశారు. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని ముందుకెళ్లామని, ఏపీలో చాలా సమస్యలు ఉన్నాయని, రాష్ట్రం పూర్తిగా శిథిలమైందని, సంక్షోభంలో ఉందని, అన్ని వర్గాలు దెబ్బతిన్నాయని అన్నారు. రైతులు అప్పులపాలయ్యారని, పదేళ్ల తర్వాత రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితని, కక్షపూరిత రాజకీయాలు కాకుండా నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. మూడు రాజధానులంటూ ఆటలాడే పరిస్థితి ఉండదని, అమరావతి రాజధానిగా ఉంటుందని, విశాఖను ఆర్థిక, ఆధునిక రాజధానిగా చేసుకుందామని చంద్రబాబు వెల్లడించారు.

కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రానికి సముచిత గౌరవం దక్కిందని చంద్రబాబు తెలిపారు. ముగ్గురు ఎంపీలు కేంద్రంలో మంత్రులుగా ఉండే అవకాశం వచ్చిందని అన్నారు. రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మకు క్యాబినెట్‌లో చోటు కల్పించారని గుర్తు చేశారు. సాధారణ వ్యక్తిగా ఉన్న శ్రీనివాస వర్మకు బీజేపీ ఎంపీ టికెట్ ఇచ్చినపుడే ఆశ్చర్యం కలిగిందని, ఆ తర్వాత ఆరా తీస్తే పార్టీ కోసం చాలా కష్టపడ్డాడని తెలిసిందని, సామాన్య కార్యకర్తను గుర్తించిన పార్టీ బీజేపీ అని అన్నారు. టీడీపీ, జనసేన కూడా అలా చేస్తున్నాయని, పదేళ్ల మోదీ పరిపాలన దేశప్రతిష్ఠను పెంచిందని కొనియాడారు. ప్రపంచంలో భారతీయులకు గుర్తింపు తీసుకొచ్చిందని, మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగబోతోందని తెలిపారు. మోదీ కల వికసిత్ భారత్- 2047. మనది వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఈ లక్ష్యంతో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు.

నా శపథాన్ని ప్రజలు గౌరవించారూ

- తమకు లభించింది విజయం కాదని ప్రజలకు సేవ చేసే బాధ్యత అని అన్నారు. పేద ప్రజల జీవితాలు మార్చే దిశగా కృషి చేసి వారికి మనపై ఉన్న నమ్మకాన్ని కాపాడుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా మళ్లీ గౌరవ సభలో అడుగుపెడతాననే శపథాన్ని ప్రజలు గౌరవించారని తెలిపారు. ప్రజల గౌరవాన్ని నిలపెడుతూ మళ్లీ గౌరవ సభ నిర్వహిద్దామని ఆకాంక్షించారు. పోలవరం పూర్తి చేసే దిశగా ప్రతీ ఒక్కరం కృషి చేద్దామని అన్నారు. అమరావతి మన రాష్ట్ర రాజధాని, విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేద్దామన్నారు. ప్రజావేదికలా విధ్వంస రాజకీయాలు కాకుండా నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు. సీఎం కూడా మామూలు మనిషేనన్న చంద్రబాబు, సీఎం వస్తున్నాడు అంటే ఇక పరదాలు కట్టటం, దుకాణాలు బంద్ చేయటం, ట్రాఫిక్ నిలిపి వేయటం, చెట్లు నరకటం లాంటివి ఇకపై ఉండదని తెలిపారు. తన కాన్వాయ్ ఒక నిమిషం ఆలస్యమైనా పర్లేదు కానీ ట్రాఫిక్ నిబంధనలు పేరుతో ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దని చంద్రబాబు సూచించారు.

కేసీఆర్‌కు... బిగ్ షాక్

మొదటిపేజీ తరువాయి :

ఈ నోటీసులు జారీ చేసింది. ఈనెల 15 లోపు వివరణ ఇవ్వాలని జస్టిస్ నరసింహా రెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులపై స్పందించిన కేసీఆర్.. తనకు కొంత గడువు కావాలని కోరినట్లు తెలిసింది. ఎన్నికల హడావుడి దృష్ట్యా జులై 30 వరకు గడువు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. ఇక విద్యుత్ అంశాల్లో అవకతవకలపై కమిషన్ బహిరంగ ప్రకటన జారీ చేసి, ప్రజాభిప్రాయాన్ని సేకరించింది. సోమవారం (జూన్ 10) ట్రాన్స్కో, జెన్ కో మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, గత ప్రభుత్వంలో మాజీ ముఖ్య కార్యదర్శిగా పని చేసిన సురేశ్ చందాను కమిషన్ విచారించింది. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు కమిషన్ ముందు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఇదిలా ఉండగా.. తాను కొద్దికాలమే ఆ శాఖకు కార్యదర్శిగా ఉన్నానని.. తన హయాంలో ఎలాంటి ఒప్పందాలు జరగలేదని సురేశ్ చందా కమిషన్‌కు వివరణ ఇచ్చారు. విద్యుత్ కొనుగోళ్ల అంశాలపై విచారణ జరిపి మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని జస్టిస్ నర్సింహారెడ్డి ఏకసభ్య కమిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం కోరిన సంగతి తెలిసిందే. ఆ గడువు ఈ నెలాఖరుతో ముగియనుండగా.. ఆలోగా విచారణ పూర్తయ్యే పరిస్థితులు కనిపించట్లేదు. కేసీఆర్ వివరణ ఇచ్చేందుకు గడువు కోరటంతో కమిషన్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

హోటల్ యజమానులూ బీకేర్ ఫుల్

మొదటిపేజీ తరువాయి :

అసోసియేషన్, బార్ అండ్ రెస్టారెంట్స్, ఇండియన్ డైలీ మిల్క్ ప్రొడక్ట్స్ అసోసియేషన్, తెలంగాణ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ అసోసియేషన్, తెలంగాణ రోలర్ ఫ్లోర్ మిలర్స్, బేకరీ అండ్ ఐస్ క్రీమ్స్ అసోసియేషన్‌లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని వివిధ అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు. నిజాం కాలం నుంచి హైదరాబాద్ బిర్యాని కి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందన్నారు. హైదరాబాద్‌ను మెడికల్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఫుడ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుతున్నా మన్నారు. హొటల్స్ యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వర్క్ షాప్‌ల నిర్వహణతో పాటు అవగాహన సదస్సులను నిర్వహిస్తామన్నారు.

ప్రారంభమైన కుళాయి సర్వే

భీమదేవరపల్లి విశాల భారతి : మండలంలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను మంగళవారం మండలంలో ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లో ఈ సర్వే ప్రారంభించారు. కొత్తపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి అనంతరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికీ వెళ్లి అక్కడ కుళాయిలో నీరు వస్తుందా? ఎంత వస్తుంది ? ఇంట్లో ఎందమంది ఉన్నారు. అలాగే కుళాయి ఉన్నా తాగునీటి సరఫరా జరుగడం లేదా? అసలు నీటీ కుళాయి ఉందా లేదా అనే అన్ని అంశాలపై యాప్లో నమోదు చేస్తున్నామని తెలిపారు. సర్వేలో నల్ల కనెక్షన్, కుటుంబ యజమాని ఫోటో ఆపోల్డ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే లో కరొబార్ రాజు, శ్రీను, విజయ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

విమాన ప్రమాదంలో మాలవీ ఉపాధ్యక్షుడు దుర్మరణం

విశాలభారతి,వెబ్ డెస్క్ : హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం మరవకముందే మలావీ ఉపాధ్యక్షుడు విమాన ప్రమాదంలో మృతిచెందారు. ఉపాధ్యక్షుడు సొలోస్ చిలిమాతో పాటు మరో 9మంది ఈ ప్రమాదంలో మరణించారని మలావీ అధ్యక్షుడు లాజరస్ చక్వేరా ధ్రువీకరించారు. ఒక రోజుకు పైగా గాలింపు చర్యల తర్వాత ఉత్తరాన విఫ్య పర్వతాల్లో సైనిక విమానం శకలాలను గుర్తించారు. సోమవారం మలావీ రాజధాని లిలాంగ్వే నుంచి 370 కిలోమీటర్ల దూరంలోని మజూజు నగరానికి చిలిమా ఉన్న సైనిక విమానం బయల్దేరింది. విమానంలో మాజీ అధ్యక్షురాలుతో పాటు మొత్తం ఏడుగురు ప్రయాణికులు ముగ్గురు సైనికసిబ్బంది ఉన్నారు. బయల్దేరిన కొంతసేపటికి వాతావరణం ప్రతికూలంగా మారడం వల్ల విఫ్య పర్వతాల మీదుగా ఎగురుతుండగా విమానంతో ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోలర్‌కు సంబంధాలు తెగిపోయాయి. వెంటనే రంగంలోకి దిగిన సహాయక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. చివరకు విమానం కుప్పకూలిన ప్రదేశాన్ని సహాయక బృందాలు గుర్తించాయి.

కేబినెట్ మంత్రులకు ల్యాండ్ క్రుయిజర్లు

- **అందరు మినిస్టర్లకు ఖరీదైన కార్లు**
- **ఆర్థిక పరిస్థితి బాగాలేదంటూ**
- **ఈ ఖర్చు ఏమిటంటూ నెటిజన్ల కామెంట్లు**
- **వాహనాలకు పూజలు చేసుకున్న మంత్రులు**
- **ఈ వాహనాలు కొన్నది గత ప్రభుత్వ హాయాంలోనేనా?**

విశాలభారతి,స్టేట్ బ్యూరో: సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని మంత్రులందరికీ ఖరీదైన ల్యాండ్ క్రూయిజర్ కార్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఒక్కో మంత్రికి ఒక్కో ల్యాండ్ క్రూయిజర్‌ను సర్కారు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దిన కార్లను.. మంత్రులకు ప్రొటోకాల్ డిపార్ట్‌మెంట్ కేటాయించింది. కొత్తగా కేటాయించిన కార్లకు ఆయా మంత్రులు పూజలు కూడా నిర్వహించినట్టు తెలుస్తోంది. అయితే.. ఇప్పటి వరకు ముఖ్యమంత్రికి మాత్రమే ప్రోటోకాల్ డిపార్ట్‌మెంట్ ల్యాండ్ క్రూయిజర్ కార్లను సమకూర్చుతూ వస్తోంది. కాగా.. ప్రస్తుతం మంత్రులకు కూడా ల్యాండ్ క్రూయిజర్ వాహనాలను సమకూర్చింది ప్రోటోకాల్ డిపార్ట్‌మెంట్. ఒకవైపు ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గిస్తామంటూనే.. మరోవైపు మంత్రులకు ల్యాండ్ క్రూయిజర్ కార్లను కేటాయించడంపై సర్వత్రా చర్చ నడుస్తోంది. అయితే ఈ వాహనాల కొనుగోలుకు సంబంధించి గత కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ప్రభుత్వం దగ్గర డబ్బులే లేవు అంటూ.. ఇంత ఖరీదైన ల్యాండ్ క్రూయిజర్ కార్లను ఎలా కొనుగోలు చేస్తోందంటూ నెటిజన్లు ప్రశ్నిస్తుండగా.. కాంగ్రెస్ సర్కార్ క్లారిటీ ఇచ్చింది. అసలు ఈ వాహనాలను కొత్తగా కొనుగోలు చేసినవి కాదని.. గత ప్రభుత్వ హయాంలోనే 22 వాహనాలను కొనుగోలు చేసి సంవత్సరం పాటు విజయవాడలో దాచి పెట్టిందని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తుంది. అధికారంలోకి వచ్చిన కొన్ని రోజులకే.. సీఎం రేవంత్ రెడ్డి ఈ ల్యాండ్ క్రూయిజర్లపై సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వం ప్రజా ధనంతో 22 ల్యాండ్ క్రూయిజర్ కార్లు తయారు చేసినట్లు తనకు తెలిసిందన్నారు. తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన 10 రోజుల తర్వాత ఓ చిన్న అధికారి ద్వారా విషయం తెలిసిందని రేవంత్ వ్యాఖ్యనించారు. ఒక్కోటి రూ.3 కోట్ల చొప్పున కొనుగోలు చేసి.. మ్మొత్తం 22 కార్లను కేసీఆర్ విజయవాడలో దాచిపెట్టినట్లు రేవంత్ వెల్లడించారు. వాటిని తమ పరివారానికి ఇచ్చేందుకు సిద్ధం చేశారని.. కానీ దురదృష్టవశాత్తు ఓడిపోయి ఇంట్లో కూర్చున్నారంటూ కీలక ఆరోపణలు చేశారు. అయితే.. ఇప్పుడు అవే వాహనాలను మంత్రులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. కాగా.. ఈ 22 వాహనాలకు గాను బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదివరకే దాదాపు 70 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తానికి ఇన్ని రోజులు విజయవాడలో ఉన్న ల్యాండ్ క్రూయిజర్లు.. ఎట్టకేలకు తెలంగాణకు వచ్చాయన్నమాట..!

ఒడిశా సీఎంగా మోహన్ చరణ్ మాఝీ

విశాలభారతి,నేషనల్ బ్యూరో

ఒడిశా నూతన ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝీని బీజేపీ అధిష్ఠానం ఎంపిక చేసింది. భువనేశ్వర్‌లో మంగళవారం జరిగిన బీజేపీ ఎమ్మెల్యేల సమావేశంలో మాఝీని శాసనసభాపక్ష నేతగా ఎన్నికయ్యారు. బీజేపీ పరిశీలకులుగా నియమితులైన కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, భూపేంద్ర యాదవ్ పర్యవేక్షణలో ఏకాభిప్రాయంతో ముఖ్యమంత్రిని ఎంపిక జరిగింది. ఇదే సమావేశంలో డిప్యూటీ సీఎంలుగా కేవీ సింగ్ దేవ్, ప్రవతి పరిడాలను నియమిస్తున్నట్టు ప్రకటించారు. దీంతో బుధవారం సాయంత్రం 5 గంటలకు భువనేశ్వర్ జనతా మైదానంలో కొత్త సీఎంతో పాటు క్యాబినెట్ ప్రమాణస్వీకారం చేయనుంది. ఇందకు సంబంధించిన చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మోహన్ చరణ్ మాఝీ కెంఝోర్ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. తొలిసారి 2000 అసెంబ్లీ ఎన్నికల్లో కేంఝోర్ నుంచి పోటీచేసిన మోహన్.. 2004 ఎన్నికల్లోనూ తిరిగి విజయం సాధించారు. తర్వాత అదే స్థానం నుంచి వరుసగా రెండు ఎన్నికల్లో 2009, 2014 ఎన్నికల్లో ఓడిపోయారు. కానీ, 2019లో మూడోసారి విజయం అందుకున్న మాఝీ.. ఈ ఎన్నికల్లోనూ గెలుపొందారు. వాస్తవానికి పశ్చిమ ఒడిశాకు చెందిన సీనియర్ నేత సురేష్ పూజారి సీఎం అవుతారనే ప్రచారం సాగింది. గతంలో బరగఢ్ ఎంపీగా ఉన్న ఆయన ఈసారి ఝూర్సుగుడ జిల్లా బ్రజరాజనగర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయనను కేంద్ర నాయకత్వం పిలిపించి మాట్లాడడంతో సీఎం పదవి ఆయనకే వస్తుందని భావించారు. అలాగే, సీఎం రేసులో కేంద్రపడ, బాలేశ్వర్ ఎంపీలు బైజయంత్ పండా, ప్రతాప్‌చంద్ర షడంగి, సంబల్‌పూర్ ఎమ్మెల్యే జయనారాయణ మిశ్రా పేర్లు వినిపించాయి. కానీ, వారందర్నీ పక్కనబెట్టి అనూహ్యంగా మోహన్ మాఝీకి ఓటేశారు. ఇటీవల జరిగిన ఒడిశా శాసనసభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించగా.. తొలిసారి అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోంది. మొత్తం 147 స్థానాలున్న ఒడిశా అసెంబ్లీలో బీజేపీ 78 చోట్ల విజయం సాధించింది. అధికార బీజేడీ కేవలం 51 సీట్లకే పరిమితం కాగా.. కాంగ్రెస్ 14 స్థానాల్లో గెలుపొందింది. ఇక, 21 లోక్‌సభ స్థానాలకు గానూ.. 20 సీట్లను బీజేపీ గెలిచింది.

నేడే చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం

- గన్నవరంలో భారీ ఏర్పాట్లు
- తరలిరానున్న అతిరథమహారథులు
- ప్రధాని మోడీ సహా పలువురు కేంద్ర మంత్రుల రాక

విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి చకా చకా ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. జూన్ 12న ఉదయం 11:27 నిమిషాలకు చంద్రబాబు ప్రమాణ స్వీకారం జరగనుంది. అయితే ఈ వేడుక కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర పెద్దలు, బీజేపీ నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. ఇక కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విషయానికి వస్తే.. ఆయన ఒకరోజు ముందుగానే ఏపీకి రానున్నారు. మంగళవారం సాయంత్రమే అమిత్ షా.. విజయవాడకు బయల్దేరనున్నారు. రాత్రి 9 గంటల 30 నిమిషాలకు అమిత్ షా గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. రాత్రి 10 గంటల 20 నిమిషాలకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో.. అమిత్ షా, చంద్రబాబు భేటీ జరగనుంది. ఇక రాత్రి 11:20కి విజయవాడలోని నోవాటెల్ హెూటల్‌కు చేరుకోనున్న అమిత్ షా అక్కడే బస చేయనున్నట్లు సమాచారం.

అయితే ప్రమాణ స్వీకారానికి ఒక రోజు ముందే ఉండవల్లికి రానున్న అమిత్ షా.. చంద్రబాబు నివాసంలో ఆయనతో భేటీ కానున్నారు. ఈ భేటీలో జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపైనా, తాజా పరిణామాలపైనా చర్చించనున్నట్లు సమాచారం. కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొలువుదీరగా.. అందులో టీడీపీ కూడా భాగస్వామిగా ఉంది. టీడీపీ ఎంపీలు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, బీజేపీ ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మలకు కేంద్ర మంత్రి పదవులు కూడా దక్కాయి. అయితే లోక్ సభ స్పీకర్ పదవి కోసం టీడీపీ, జేడీయూ పట్టుబడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక త్వరలోనే పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో లోక్ సభ స్పీకర్ ఎంపిక విషయం కూడా వీరి భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉంది.

నీట్ నిర్వహణలో అవకతవకలు

విశాలభారతి,స్టేట్ బ్యూరో : మళ్లీ ఫ్రెష్ గా **NEET-UG,** 2024 పరీక్షను నిర్వహించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై తన స్పందన తెలియజేయాల్సిందిగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ)ను సుప్రీం కోర్టు కోరింది. దాంతోపాటు పెండింగ్లో ఉన్న పిటిషన్తో శివంగి మిశ్ర సహా తదితరుల పిటిషన్లను ట్యాగ్ చేసింది. అయితే %వీదీదీూ, దీణూ% ఇతర కోర్సులలో ప్రవేశాల కౌన్సెలింగ్‌ను నిలిపివేయడానికి నిరాకరించింది. **NEET-UG,** 2024 పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ పలు పటిషన్లు దాఖలయ్యాయి. తాజాగా వీటిని విచారించిన న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ అసనుద్దీన్ అమానుల్లాతో కూడిన వెకేషన్ బెంచ్, ఎన్టీఏను వివరణ కోరింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం గత నెల 5న ప్రవేశపరీక్ష జరిగింది. ఈనెల 4న ఫలితాలు విడుదలయ్యాయి. ఈనెల 14న కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.

ఓఆర్ఆర్ వరకు డీఆర్ఎఫ్ పరిధి విస్తరణ

సీఎస్ శాంతికుమారి

విశాలభారతి, స్టేట్ బ్యూరో : జీహెచ్ఎంసీ డిజాస్టర్ రెస్పాన్స్ బృందాల సేవలను ఓఆర్ఆర్ పరిధి వరకు విస్తరించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. హైదరాబాద్ నగరం తోపాటు ఔటర్ రింగ్ రోడ్ పరిధి వరకు ఆకస్మిక వర్షాలు, వరదలు వచ్చినా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా తగు వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. సచివాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. డిజాస్టర్ రెస్పాన్స్ విభాగాన్ని మరింత పటిష్ఠ పరిచేందుకు అదనపు సిబ్బందిని, యంత్ర పరికరాలను అందచేయనున్నామని వివరించారు. ఇప్పటికే, జీహెచ్ఎంసీ పరిధిలో 30 డీఆర్ఎఫ్ బృందాలు పనిచేస్తున్నాయని, వీటికి తోడు మరో 15 బృందాలను అదనంగా ఏర్పాటు చేసి వీటి సేవలను ఓఆర్ఆర్ వరకు విస్తరించనున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్ పరిధిలో పెద్ద సంఖ్యలో ఫార్మా కంపెనీలున్నందున, కెమికల్ ఫైర్ ప్రివెన్షన్ కు ప్రత్యేక శిక్షణ తోకూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో 141 సమస్యాత్మక ప్రాంతాల్లో మున్సిపల్, పోలీస్, విద్యుత్, జలమండలి తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పౌరులకు వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్ తోపాటు వరంగల్, కరీంనగర్, ఖమ్మం తదితర నగరాలలో కూడా డీఆర్ఎఫ్ బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. దేశంలోని ప్రధాన మహానగరాలైన ముంబయి, ఢిల్లీ , చెన్నై, బెంగుళూరు లలో డిజాస్టర్ రెస్పాన్స్ బృందాల పనితీరు పై అధ్యయనం చేయాలని వెల్లడించారు.

ఏఈఈ అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందజేయాలి

- మాజీ మంత్రి హరీశ్ రావు

విశాలభారతి, స్టేట్ బ్యూరో : అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఎప్పుడో పూర్తయినా ప్రభుత్వం ఇంతవరకు అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇవ్వకపోవడం బాధాకరమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. గాంధీ భవన్ వద్ద మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న ఏఈఈ అభ్యర్థులకు ఎక్స్ వేదికగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్(%ూజుజు%) పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి వివిధ దశల్లో భర్తీ ప్రక్రియ పూర్తి చేసిందన్నారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్చిలో అభ్యర్థుల డాక్యుమెంట్ వెరిఫికేషన్ పూర్తి చేసినా ఇప్పటికీ ప్రభుత్వం నియామక పత్రాలు ఇవ్వడం లేదని విమర్శించారు. అభ్యర్థులు మంత్రులకు, అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఏఈఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

కాగా, డాక్యుమెంటేషన్ జరిగి నెలలు గడుస్తున్నా తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదంటూ ఏఈఈ అభ్యర్థులు మంగళవారం గాంధీభవన్‌ను ముట్టడించారు. వెంటనే తమకు న్యాయం చేయాలని, రిక్రూట్‌మెంట్ ప్రక్రియను పూర్తిచేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం మెట్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఎన్నిసార్లు మంత్రులు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని ఆందోళన చేపట్టారు.

మంత్రి పొన్నంను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

- ప్రజల మనిషి మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, విశాల భారతి : ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేస్తున్న ఆరోపణలను మానుకోవాలని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి హెచ్చరించారు. మంగళవారం హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంజుల రెడ్డి మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అవినీతి అక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డుకట్ట వేస్తున్నారనే

ఆక్కసుతో మంత్రిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బురదల్లే ప్రయత్నం చేస్తున్నాడని మండి పడ్డారు.ఎన్టిపిసి ఫ్లైయాష్ తరలింపులో మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.నిబంధనల మేరకే లారీలలో ఫ్లైయాష్ తరలింపు జరుగుతోందని,మంత్రి ఎదుగుదలను చూసి ఓర్వలేకనే నిరాధారణలేని ఆరోపణ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా చౌకబారు విమర్శలు మానుకోకుంటే కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ నియోజకవర్గంతోపాటు కరీంనగర్ జిల్లాలో అడుగడుగునా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. రాష్ట్రం గర్వించదగ్గ వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ అని, మంత్రిని టార్గెట్ చేస్తూ వారి ఎదుగుదలను అడ్డుకునేందుకు కౌశిక్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని అన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా
- అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం
- ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు
- - ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి సక్రు

మహబూబాబాద్ ,విశాలభారతి : జిల్లాలోని రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల సాధనకై కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు లు మాట్లాడుతూ.. రైతులకు మండల వ్యవసాయ శాఖ ద్వారా అన్ని రకాల పంట విత్తనాలను సబ్సిడీపై నాణ్యమైన రకాలను సకాలంలో అందరికీ అందించేటట్లు చర్యలు తీసుకోవాలని, సొసైటీల ద్వారా తక్కువ ధరలకు ఎరువులను అందించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు పంటలపై ఐదు వందల రూపాయల బోనస్ను వెంటనే రైతులందరికీ వారి అకౌంట్లో జమ చేయాలని, పట్టణాలలో మండల కేంద్రాలలో నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులను విక్రయించే షాపులపై ఉక్కు పాదం మోపాలని, రైతుబంధు సాయంను ఈ ఖరీఫ్ సీజన్కు గాను వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలని, ముందస్తు గానే పంటల మద్దతు ధర ప్రకటించాలని, రైతుల పాత రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను

అందించాలని మరియు వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు రైతు క్షేత్రాలలో మమేకమై రైతుల భూముల భూసార పరీక్షలను నిర్వహించి, రైతు సమస్యలను తీర్చి మంచి పంటలు దిగుబడికై రైతులందరినీ సమన్వయ పరుస్తూ గ్రామ గ్రామాలలో సమావేశాలను, రచ్చబండలను నిర్వహించి తగు సలహా సూచనలను అందించి మండల కేంద్రాలలోని విత్తన ఎరువుల షాపుల పై పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మురళి, తోకల వెంకన్న, బట్టు వెంకన్న, ఎస్కే బాబు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర ఆలయ భూములపై సర్వే చేపట్టండి

భీమదేవరపల్లి విశాల భారతి : మండలంలోని వీరభద్ర స్వామి ఆలయ భూములు కబ్జా కు గురైతున్నాయని బిజెపి మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ గౌడ్ పేర్కొన్నాడు. 22 ఎకరాల 39 గుంటల ఆలయ భూమి కలదు. దేవదాయ శాఖ అధికారులు సర్వే చేపట్టకపోవడంతో కాలక్రమేనా కబ్జాదారులు ఆక్రమణ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చేసిన సర్వే తూతూ మంత్రంగా చేశారని హద్దులు పెట్టకపోవడం వలన ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆయన విమర్శించారు. గత ఆలయ చైర్మన్ పదవి కాలం పూర్తి అయిన మూడు రోజులకే స్థానికంగా ఉండే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఆలయ భూమిలో ప్రహరీ గోడ నిర్మించారని దీని వెనక అంతర్యం అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయని ఇదంతా దేవదాయ శాఖ అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆలయ భూములపై సర్వే చేసి హద్దులు పెట్టాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత దుస్తుల పంపిణీ

బాల్కొండ, విశాల భారతి : బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం ఐకెపి సేర్ఫ్ ఆధ్వర్యంలో బడా భీంగల్,బాచన్ పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత దుస్తులను ఎంఈఓ స్వామి, ఏపిఎం పప్పుల రవీందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపిఎం రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం మహిళా సంఘ సభ్యుల ద్వారా దుస్తులను కుట్టించి,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత దుస్తులను పంపిణీ చేయాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్, జిల్లా డిఆర్డిఓ ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరికీ ఐకేపీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందని ఎంఈఓ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిసిలు కుంట శ్రీనివాస్,పురస్తు నరేష్,గంగ సాయిలు, గడాల రఘుపతి, భాస్కర్,గంగాధర్, లలిత,వివోఏ లు,గ్రామ సంఘాల అధ్యక్షులు,ప్రభుత్వ పాఠశాలాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై గౌడ సంఘం నాయకులు ఫైర్

చిగురుమామిడి, విశాల భారతి : ఉద్యమకారుడు, బీసీ బిడ్డ,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి హుస్నాబాద్ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై గౌడ సంఘం నాయకులు బగ్గుమంటున్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూరులో గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కొంతమంది కావాలని టార్గెట్ చేస్తున్నారని అన్నారు. హుజురాబాద్ ప్రాంత ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన కౌశిక్ రెడ్డి తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, నిరాధారణమైన ఆరోపణ చేస్తే నాలుక కోస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం గౌడ్,ముల్కనూర్ గౌడ సంఘం అధ్యక్షులు పైడిపల్లి చంద్రయ్య గౌడ్, జిల్లా నాయకులు పూదరి వేణు గౌడ్, తదితరులు ఉన్నారు.

కామ్రేడ్ రాధక్కకు విప్లవ జోహార్లు

బయ్యారం,విశాలభారతి : గోదావరిలో ఏ ప్రతిఘటన పోరాట నిర్మాత భారత విప్లవోద్యమ అగ్రనేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరిగా గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ప్రతిఘటన పోరాటాన్ని నిర్మించడంలో తనదైన పాత్రను పోషించిన కామ్రేడ్ రాదక్క అలియాస్ నిర్మలక్క క్యాన్సర్ బారిన పడి ఈరోజు ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాదులో మరణించారని, ఆమెకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ఈరోజు రాధక్కకు నివాళులర్పిస్తూ బయ్యారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంతాప కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ భారత విప్లవోద్యమ చరిత్రలో ప్రతిఘటనా పోరాటానికి ఎంతో ప్రాధాన్యత వున్నదని, మంథని మహదేవ్ పూర్ నుండి శ్రీకాకుళం వరకు గోదావరిలోయ పరీవాహక ప్రాంతంలో ఉవ్వెత్తున సాగిన ప్రతిఘటనా పోరాటంలో కామ్రేడ్ రాధక్క ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించిందన్నారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, పార్టీ బయ్యారం మైదాన మండల కార్యదర్శి మాధంశెట్టి నాగేశ్వరరావు పార్టీ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, జెరిపోతుల బుచ్చయ్య, కోనూరి యుగేందర్, నిడికొండ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో రెండు గేదెలు మృతి

- కరెంట్ అధికారులకు సమాచారం ఇచ్చిన ఇంత నిర్లక్ష్యమా.?
- తక్షణమే కరెంట్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి
- బాధిత రైతు నీలారపు ఉపేందర్ ఆవేదన

కురవి ,విశాలభారతి: బిబి నాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని జాటోత్ తండ లో జాటోత్ గోప్య పొలంలో కరెంటు వైర్లు తెగి ఉండడంతో గ్రామస్తులు అధికారులకు సమాచారం ఇచ్చిన కరెంట్ అధికారులు పట్టించుకోలేదు అని అన్నారు. తంబాల పైన ఉండే వైర్లకు బైండింగ్ చేయకుండా తాడుతో కట్టినందున గాలి దుమ్ముకి తంబాలపై నుండి వైర్లు తెగిపడ్డాయి. కరెంట్ అధికారుల నిర్లక్ష్యంతో రెండు గేదెలు మృతి చెందాయి అని బాధిత రైతు నీలారపు ఉపేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల నుండి కరెంటు లైన్ తెగి ఉండటంతో కరెంటు అధికారులకు సమాచారం అందించిన కూడా వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారు. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని మాకు తగు న్యాయం చేయాలని బాధిత రైతు నీలారపు ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతు నీలారపు ఉపేందర్ మాట్లాడుతూ.. నా యొక్క రెండు గేదెలు మేత కోసం ఊరి బయటకు వెళ్లాయి తెగిపడిన తీగలు తగిలి విద్యుత్ షాక్ తో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి వాటి విలువ సుమారు లక్ష రూపాయలు వరకు ఉంటుందని బాధిత రైతు నీలారపు ఉపేందర్ తెలిపారు. తక్షణమే కరెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వినియోగదారులకు అందుబాటులో నాణ్యమైన పాల పదార్థాలు

కరీంనగర్, విశాల భారతి : అందరికీ అందుబాటులో నమ్మకానికి, నాణ్యతకు మారుపేరుగా శక్తి డెయిరీ పాల ఉత్పత్తులు నిలుస్తున్నాయని, వినియోగ దారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను విక్రయించడమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నామని శక్తి డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పుల్లూరి సాగర్ రావు తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ ఏరియాలో శక్తి మిల్క్ పార్లర్ ను నగర మేయర్ వై. సునీల్ రావు, శక్తి డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పుల్లూరి సాగర్ రావుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ వై. సునీల్ రావు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో వుండే విధంగా పార్లర్ ను ఏర్పాటు చెయడం అభినందనీయమని, పార్లర్ ను ప్రజలు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2024సంవత్సరంలో దాదాపు 15మిల్క్ పార్లర్ లను ప్రారంభించినట్లు శక్తి డైరీ యజమాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లర్స్ మేనేజర్ డీ.జాన్సన్, రిజిన్ సేల్స్ కె.రమేష్, జూనియర్ సేల్స్ మేనేజర్ టీ. మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల కల నెరవేరింది

- రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మాజీ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

సైదాపూర్, విశాల భారతి : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమారం గ్రామ పరిధిలోని గర్రెపల్లి రోడ్డు నిర్మాణం కోసం 2కోట్ల 18లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు గర్రెపల్లి ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం గ్రామస్తులు గర్రెపల్లి కు వేసిన రోడ్డును పరిశీలించారు.రోడ్డు నిర్మాణం పూర్తి అవ్వడంతోమాజీ ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.గతంలో వర్షం పడితే గర్రెపల్లి నుండి బయటి గ్రామాలకు వెళ్లే పరిస్థితి లేకపోయేదని రోడ్డు నిర్మాణం బ్రిడ్జి నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతుండడంతో సంతోషంగా ఉందన్నారు.గర్రెపల్లెకు రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా నిరంతరం తమకు వెన్నంటూ ఉండి తమ సమస్యలను పత్రికల ద్వారా,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేసిన జర్నలిస్టులకు గర్రెపల్లి ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీసర్పంచ్ పైడిమల సుశీల తిరుపతి గౌడ్,కందుల అంజి, దోకిడి తిరుపతి,వర్నె మోహన్ రావు,మోకిడి తిరుపతి, పైడిమల్ల కుమారస్వామి,తదితరులు ఉన్నారు.

నేడు పాఠశాల ప్రారంభం పండగలా జరగాలి

వనపర్తి, విశాల భారతి : జిల్లా పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. పాఠశాలలు వేసవి సెలవు అనంతరం ఈ విద్యా సంవత్సరంలో బుధవారం నుండి పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఇవాళ పాఠశాలల పునఃప్రారంభం ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాఠశాలల అలంకరణతో పాటు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెలవుల అనంతరం విద్యార్థులు తిరిగి పాఠశాలకు వెలుచున్న సందర్భంగా పిల్లలకు ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, పాల్గొన్నారు.

విధులకు డుమ్మా కొట్టిన అంగన్వాడి టీచర్

సూర్యాపేట, విశాలభారతి: జిల్లా కేంద్రంలోని 22వ వార్డుకు చెందిన అంగన్వాడీ టీచర్ గుండగోని సుజాత విధులకు డుమ్మా కొట్టి షికార్లు చేస్తుందని, అటెండెన్స్ లో మాత్రం అన్ని రోజులు విదులకు హాజరైనట్లు సంతకాలు పెట్టడం జరుగుతుందని సమాచార హక్కు న్యాయ రక్షణ చట్టం 2005(ఎన్ జి ఓ) సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూనపరెడ్డి సంతోష్ అన్నారు. మంగళవారం సమాచార హక్కు న్యాయ రక్షణ చట్టం ఎన్జీవో సొసైటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి అవినీతిపై ఏదైనా ఫిర్యాదులు వస్తే తాము ఆర్టిఐ చట్టం కింద సదరు అధికారులను సమాచారం కోరుతామన్నారు. అలాగే మాకు 22వ వార్డు అంగన్వాడీ కేంద్రంపై ఫిర్యాదులు వచ్చాయని, ఈ విషయమే సిడిపిఓ కిరన్మాయినీ మే 30న తగిన సమాచారం ఇవ్వాల్సిందిగా కోరామన్నారు. సదరు అధికారిని తాము అడిగిన సమాచారం లేఖను టీచర్ గుండగోని సుజాతకు పంపించగా నెల 7న ఆమె ఓ ఇద్దరు నాయకులతో తమ రాష్ట్ర కార్యాలయానికి వచ్చి నన్ను చంపుతామని నీకెందుకు సమాచారం ఇవ్వాలని బెదిరింపులకు గురి చేయడంతో పాటు తనపై అక్రమ కేసు బనాయించారని అన్నారు.

సమాచార హక్కు న్యాయ రక్షణ చట్టం (2005)
RTI
RTI - 2005

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

- కౌశిక్ రెడ్డి తీరుపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం..

చిగురుమామిడి, విశాల భారతి : మండలంలోని చిన్న మూల్కనూరులో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను మంగళవారం కరీంనగర్ టు హుస్నాబాద్ ప్రధాన రహదారిపై దహనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎదుగుదలను చూసి ఓర్వలేక హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి టార్గెట్ చేస్తూ పలు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి పొన్నంపై అనుచిత వాక్యలు చేస్తే సహించబోమని, కౌశిక్ రెడ్డి ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఉద్యమకారుడు, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రజల మనిషి మంత్రి పొన్నం ప్రభాకర్ పై నోరు పారేసుకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ కు క్షమాపణ చెప్పాలని కౌశిక్ రెడ్డిని హెచ్చరించారు. నిరాధారమైన ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జెల రాములు, ముస్కు ప్రభాకర్ రెడ్డి,మర్రి కొమురయ్య, ఇరుకులానందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చే పాలన అందించాలి

గౌ॥శ్రీ॥ జూపల్లి కృష్ణారావు
ఎక్సైజ్ & టూరిజం శాఖ మాత్యవర్యులు గారిచే
శాఖల

▶▶ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి విశాల భారతి : ప్రజలు మెచ్చే విధంగా, పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు అధికారులు తమవంతు సహకారం అందించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వీపంగండ్ల, చిన్నంబావీ, పానగల్ మండలాలకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై మంగళవారం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలు మెచ్చే విధంగా పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అందుకు ఆయా శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన తాగు నీరు, పరిశుభ్రత, వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలని తెలిపారు. వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పించండి. అవసరమైన నిధులను అందిస్తాం అని అన్నారు. రేమద్దుల గ్రామంలో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని ఆధీనంలో తీసుకొని వైద్య సేవలు అందించేందుకు మల్టి లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విద్యా శాఖ : జిల్లాలో మొత్తం విద్యార్థులు ఎంతమంది, ఉపాధ్యాయులు ఎంతమంది, ఉపాధ్యాయులు ఖాళీలు ఎన్ని ఉన్నాయని విద్యా అధికారినీ అడిగి తెలుసుకున్నారు. చిన్నంబావి, వీపనగండ్ల మండలాల్లో కొరత ఉన్న సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల బాలికలకు అవసరమైన మరుగుదొడ్లు రన్నింగ్ వాటర్ సౌకర్యం తో ఏర్పాటు కావాలని ఆదేశించారు.

పంచాయతీ రాజ్ : సీసీ రోడ్లు, బి.టి రోడ్లు మంజూరు అయిన వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు ను ఆదేశించారు. టెండర్ అయి సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లకు 60 సి సెక్షన్ కింద నోటీసులు జారీ చేయాలని, ఇంకా టెండర్లు పిలువని వాటికి వెంటనే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. పని పూర్తి చేసిన వాటికి వెంటనే మెజర్మెంట్ బుక్ పూర్తి చేసి ఎఫ్.టి. ఒ అప్లోడ్ చేయాలని సూచించారు.

విద్యుత్ శాఖ : విద్యుత్ శాఖ ద్వారా రైతులకు ఇబ్బంది పెట్టే పని చేయవద్దని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు కఠినంగా తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఎంతమంది రైతులు వ్యవసాయ కనెక్షన్ల కు దరఖాస్తు చేసుకున్నారు, వాటి పురోగతి ఎంటి అని విద్యుత్ అధికారులను ప్రశ్నించారు.

మిషన్ భగీరథ : మిషన్ భగీరథ నిర్వహణ లోపం వల్ల శుభ్రమైన నీరు రావడం లేదని ఇది ఎంతమాత్రం ఉపేక్షించేది కాదని మంత్రి అన్నారు. గోపాల్ దీన్నే రిజర్వాయర్ నుండి వీపనగండ్ల, పాన్ గల్, చిన్నంభావి మండలాలకు వచ్చే మిషన్ భగీరథ నీరు పచ్చగా వస్తున్నాయని, నిర్వహణ లోపం ఎక్కడుందని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ప్రశ్నించారు. రేపటి నుండి జిల్లాలో పరిశుభ్రమైన నీరు రాకుంటే మాత్రం చర్యలు తీసుకోడానికి వెనుకాడమని హెచ్చరించారు.

వ్యవసాయం : జిల్లాలో విత్తనాలు, ఎరువుల నిల్వల పై వివరాలు అడిగితెలుసుకున్నారు. విత్తనాలు, ఎరువులను కొరత లేదని ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు రైతులు గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదులు చేయాలని సూచించారు.

ఉద్యాన శాఖ : 2022 సంవత్సరంలో పాన్ గల్ మండలంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ తెగిపోవడం వల్ల ఒక రైతుకు చెందిన 45 మామిడి చెట్లు వేళ్ళతో సహా కొట్టుకుపోయిందని ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఉద్యానవన శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులను నిలదీశారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చూసుకోవాలని, వెంటనే పంట నష్టం అంచనా వేసి పంపించాలని ఆదేశించారు.

ఇరిగేషన్ శాఖ : భీమ, కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి ఇంకా ఎన్ని ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని ప్రశ్నించారు. 700 ఎకరాలకు అవార్డు పాస్ చేయాల్సి ఉందని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ సమాధానం ఇచ్చారు. అనంతరం రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల భూ సమస్యలు ఫిర్యాదుల పై ఫిర్యాదు వారీగా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు, ఆర్డీవో, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, రైతులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలి

▶▶ ప్రజా సమస్యలు పరిష్కరించాలి ▶▶ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం, విశాలభారతి : ప్రజలంటేనే ప్రభుత్వమని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలోని ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా చూడవలసిన అవసరం బాధ్యత మన పైన ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మరియు పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రజా పాలన సక్రమంగా పరిపాలించడానికి ఈ ప్రభుత్వం మీద నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకోవడం జరిగిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు నియోజకవర్గంలోని శాసనసభ్యులను సంప్రదించి నియోజకవర్గంలోని సమస్యలను తప్పనిసరిగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, త్రాగునీరు, విద్యా, వైద్యం, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, కల్వర్టులు మీద ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్,పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్ పై రెండవ రోజు శిక్షణా కార్యక్రమం

మహబూబాబాద్, విశాలభారతి: కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్వైజర్స్ కి,ఐఎంఎ హాల్లో పత్తిపాక రోడ్లో, రెండవ రోజు,జిల్లాలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసార్ కి,హెల్త్ సూపర్వైజర్స్, టీబి ప్రోగ్రాంలో పని చేస్తున్న ఎస్టిఎస్ కు,మరి యు ల్యాబ్ టెక్నీషియన్స్ కి వయోజన బీసీజీ వ్యాక్సిన్ పై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాల పైబడిన వారందరికీ బీసీజీ టీకా అందించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి పేర్కొన్నారు. అదేవిధంగా డాక్టర్ అంబరీష్ , డిప్యూటీ డిఎంహెచ్ఓ, ప్రోగ్రాం ఆఫీసర్ ఇమ్మైజేషన్ గారు మాట్లాడుతూ.. ఎవరైతే అనారోగ్య కారణాలు ఉన్న టీబి పేషెంట్స్ కు గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు, పోషకాహార లోపం ఉన్న వారికి, 18 సంవత్సరాల కన్న తక్కువ వయస్సు ఉన్నవారికి,గత మూడు నెలల్లో రక్తమార్పిడి చరిత్ర గలన వ్యక్తులకు, హెచ్ఐవి సంక్రమణ సోకే అవకాశం ఎక్కువగా ఉన్న వ్యక్తులకు ఈ వ్యాక్సిన్ ఇవ్వకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ఎచ్ఓ డాక్టర్ అంబరీష్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ విజయ్ కుమార్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, కెవి రాజు , గీతా హెల్త్ ఎడ్యుకేటర్స్ , వడ్డే బోయిన శ్రీనివాస్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు మేలు చేసే చట్టాలను అమలు చేయండి

వనపర్తి విశాల భారతి : మతోన్మాద రాజకీయాల వల్ల ప్రజలకు మేలు జరగదని, కార్మికుల కోసం ప్రవేశపెట్టిన నాలుగు చట్టాలను ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా కమిటీ సమావేశము సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని, కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని, మతోన్మాద విధానాలు దేశానికి పనికిరావని భారత ప్రజలు 2024 ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పారని అన్నారు. 303 సీట్ల నుండి 240 సీట్లకు బిజెపి పడిపోయిందని, 63 సీట్లు బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఓడించారని అన్నారు. ఇప్పటికైనా లౌకిక శక్తులు ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా ఇండియా కూటమి బలపడిందని సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక రాజ్య రక్షణ కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్మిక వర్గం ఉద్యమాలు నిర్మించేందుకు సన్నద్ధం కావాలన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడులకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఈ చట్టాలను అమలు చేయమని తీర్మానం చేయాలన్నారు. కనీస వేతనం అన్ని రంగాల కార్మికులకు 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మహమూద్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. ఎన్. రమేష్ , బుచ్చమ్మ,జిల్లా కోశాధికారి శారద, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్
CITU

ప్రత్యేక మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయాలి

▶▶ పర్వతం సంధ్యారాణి, యామా రమేశ్

సూర్యాపేట, విశాలభారతి : 2023 సెప్టెంబరు తర్వాత నూతనంగా దీర్ఘకాలిక వ్యాధులకు గురైన ఉపాధ్యాయులకు ప్రత్యేక మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేసి బదిలీల్లో వారిని ప్రిఫరెన్షియల్ క్యాటగిరీ క్రింద చేర్చాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్ లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ని కోరారు. మంగళవారం స్థానిక టిపియుయస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ కు ముందు బదిలీకి సాధారణ క్యాటగిరి క్రింద దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల్లో కొందరు ఇటీవల కాలంలో దురదృష్టవశాత్తు దీర్ఘకాలిక వ్యాధులకు గురయ్యారని, ప్రస్తుతం వీరు చికిత్సలో ఉన్నారని, జీ ఓ నెం.5 ప్రకారం వీరికి బదిలీల్లో ప్రిఫరెన్షియల్ క్యాటగిరి క్రింద దరఖాస్తు చేసుకోవడానికి అర్హత ఉన్నందున జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ గారు వారి కొరకు ప్రత్యేక మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయించి వారికి సంబంధిత ధ్రువపత్రాలు జారీ చేయించాలని, అదేవిధంగా ఇటీవలి కాలంలో దురదృష్టవశాత్తు భర్తలను కోల్పోయిన మహిళా ఉపాధ్యాయులను వితంతు విభాగంలో ప్రిఫరెన్షియల్ క్యాటగిరి క్రింద పరిగణించాలని కోరారు.

పండుగ వాతావరణంలో పాఠశాలలు ప్రారంభించాలి

▶▶ జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

సూర్యాపేట, విశాలభారతి: పండుగ వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. మంగళవారం వబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంకతో కలిసి కలెక్టర్ వెబ్ఎక్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని పాఠశాలలు అద్దంలా మేరవాలి, మండల పరిధిలో ప్రజా ప్రతినిధులు ఆహ్వానించి పాఠశాలలలో ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ అన్నారు. పాఠశాలల వద్ద స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయాలని , పండుగ వాతవరణం కనిపించాలని , మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆహ్వానించి దుస్తులు పుస్తకాలు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం స్వయం శక్తి సంఘాలతో దుస్తుల కుట్టించి పంపిణీ చేస్తుందని, సంఘాలను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం వారికి ఎకరూప దుస్తుల తయారీని ఇచ్చిందని, ఇట్టి విషయాన్ని అన్ని పాఠశాలలో పంపిణీ అనంతరం అందరికీ తెలిసే విధంగా తెలపాలన్నారు. విడియో కాన్ఫరెన్స్ లో ఆర్డివో, తహసీల్దార్ , ఎంఈవో, ఎంపీడీఓ ,ఎంపీవోలు పాల్గొన్నారు.

ధరణి టెక్నికల్ స్టాఫ్ సమస్యలు పరిష్కరిస్తాం

▶▶ ధరణి పోర్టల్ కమిటీ చైర్మన్

▶▶ సమస్యల పరిష్కారంకి ప్రభుత్వం కట్టుబడి ఉంది – ఎంపీ చామల

▶▶ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ధరణి టెక్నికల్ స్టాఫ్

నల్లగొండ, విశాలభారతి : తెలంగాణ ధరణి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యల పరిష్కరిస్తామని తెలంగాణ ధరణి పోర్టల్ కమిటీ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. ఫీల్డ్ టెక్నికల్ స్టాప్ సభ్యులు గాంధీభవన్ లో ఆయనను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ధరణి పోర్టల్ లో ఉన్న లోపాలు సూచనల గూర్చి తెలుసుకోవడం జరిగింది. సమస్యల పై ఒక నమూనా పిపిటి తయారుచేసి త్వరగా సమర్పించాలని కోరారు. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఎఫ్.ట.ఎస్ మరియు డిస్టిక్ కోఆర్డినేటర్, డివిజన్ బఫర్స్ కు సంబందించిన సరైన జాబితను జిల్లాలు నియోజకవర్గల వారీగా తయారు చేయాలని సూచించారు.పెండింగ్ లో ఉన్న ఐదు (5) నెలల జీతాలు అతి త్వరలో రిలీజ్ చేపిస్తానని జూలై నెలలో ధరణి ప్రాజెక్టు రెన్యూవల్ తేదీ ముగియనున్నది కాబట్టి మీ యొక్క ఉద్యోగాలకు కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగ భద్రత ఇస్తామని భరోసా ఇచ్చారు. అంతే కాకుండా జీతాలకు ఒక పరిష్కారం వచ్చే విధంగా 15 రోజుల తర్వాత తెలంగాణ ఫీల్డ్ టెక్నికల్ స్టాప్ కమిటీ మెంబర్స్ తో సమావేశ ఏర్పాటు చేసి ధరణి ఆపేరటర్ల సమస్యలు తెలుసుకొని వాటికి శాశ్వత పరిష్కారం జరిగేలా కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

విశాల భారతి
GENERAL NEWS
Vishalabharathi Telugu Daily
www.vishalabharathi.com
epaper: vishalabharathi.com
జనరల్ న్యూస్ 6
బుధవారం
12,06,2024
హైదరాబాద్

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

- ఎస్సై జన్ను ఆరోగ్యం

సైదాపూర్, విశాల భారతి : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో అక్రమంగా తరలిస్తున్న పది కింటల్లా పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శివరాంపల్లి వద్ద టాటా ఏసీ వాహనంలో పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకుని,నిందితుడు చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గంట వెంకటేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఇంకెవరైనా పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

టాయిలెట్ బ్లాక్ శంకుస్థాపన

భద్రాచలం, విశాలభారతి : స్థానిక గర్ల్స్ హై స్కూలు భద్రాచలంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ భద్రాచలం, లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ వారి సంయుక్తంగా నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మల్లాది వాసుదేవ్ రావటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం క్లబ్ ఏజెన్సీ ప్రాంతంలో అనేక మంచి కార్యక్రమాలు చేస్తోంది దానిలో భాగం గానే 8 లక్షలతో టాయిలెట్ బ్లాక్ నిర్మించటం జరుగుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమ,ప్రోగ్రాం చైర్మన్ మునికేశవ్ కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విద్యాసాగర్, పాస్ట్ ప్రెసిడెంట్స్ యశోద రాంబాబు,బ్రహ్మ రెడ్డి,జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బత్తుల విప్లవ్ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, విశాలభారతి : పట్టణ కేంద్రంలోని యువకిశోరం మాజీ వార్డు సభ్యులు చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ కుమార్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని 14 వ వార్డులో కౌన్సిలర్ సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు.

మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

- ఎఫ్ ఎం ఎం ఎస్ ఎస్ కోఆర్డినేటర్ నిరుడు శిరీష

Prevention of Child / Human Trafficking
FMM Social Service Society, Warangal

మరిపెడ, విశాలభారతి: మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలని ఎఫ్ఎంఎంఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ నిరుడు శిరీష అన్నారు. మంగళవారం మండలంలోని వీరారం గ్రామంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శిరీష మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాలని, చిన్నపిల్లల కిడ్నాప్లను గుర్తించి ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని ఆమె వారికి సూచించారు. మహిళలు వివిధ సందర్భాలలో ప్రమాదాల్లో ఉన్నప్పుడు హెల్ప్ లైన్ కోసం 100,1098,181,1930 నెంబర్లకు డయల్ చేయాలని ఆమె తెలిపారు. అంతేగాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం అభినందనీయం, అయితే ఈ సందర్భంలో కొంతమంది మహిళలు ఈ ప్రయాణాన్ని దుర్వినియోగం చేస్తూ మహిళ లోకానికి చెడ్డపేరు తీసుకురావద్దన్నారు. ఉచిత ప్రయాణాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఏ శ్రీవాణి, ఆయమ్మ నాగలక్ష్మి, సుగుణ, దేవి సుగుణ, ఏకమ్మ ,శిరీష ,శైలజ, నాగమణి, నరసమ్మ, భవాని, వెంకట నర్సమ్మ ,తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల ప్రబలకుండా... జాగ్రత్తలు చేపట్టండి

▶▶ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

▶▶ జిల్లా అధికార యంత్రాంగం

ఇబ్రహీంపట్నం,విశాలభారతి : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసారి అనసూయ (సీతక్క) ఆదేశించారు. సోమవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీజనల్ వ్యాధుల పట్ల, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభమైనందున వర్షాలు, వరదల వలన నష్టం కలగకుండా ముందస్తుగా శిథిలమైన, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి వెంటనే కూల్చి వెయ్యాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరదల తాటికి నివాస గృహాలు మునిగిపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణంలో వచ్చిన మార్పుల వలన సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున, త్రాగు నీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరచాలని, పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్త కుప్పలను మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీజన్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, డిపిఓ సురేష్ మెహన్, మిషన్ భగీరథ అధికారులు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమించుకున్న ఇండ్లను ఖాళీ చేయిస్తున్న నాయకులు

దేవరుప్పుల, విశాలభారతి : కామారెడ్డి గూడెం గ్రామంలో అసంపూర్తి దశలో నిర్మితమై ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లలో స్థానికంగా ఉన్న గ్రామస్తులైన పేదలు ఎటువంటి అనుమతులు లేకుండా రెండు రోజుల క్రితం ఇండ్లలోకి ప్రవేశించగా నిన్న అధికారులు డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ఆక్రమణ చేసుకున్న గ్రామస్తులైన పేదల వద్దకు వెళ్ళి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పూర్తి అయిన తరువాతనే అధికారుల అనుమతులతో గ్రామంలో గ్రామసభలు నిర్వహించుకుని లబ్ధిదారులను ఎంపిక చేసిన తరువాత ఇండ్ల మంజూరి జరుగుతుందని,అప్పటి వరకు ఇండ్లను ఖాళీ చేయాలని వాళ్ళు గ్రామస్తులకు సూచించగా ఈ రోజు ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు కలిసి అక్రమంగా డబుల్ బెడ్రూంలను ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయించి తాళాలు వేసి మీతో పాటు ఇంకా నిరుపేదలు ఉన్నారని,వారిని కూడా దృష్టిలో పెట్టుకొని గ్రామసభను నిర్వహించి వీలైనంత త్వరగా అసలైన నిరుపేదలకే డబుల్ బెడ్రూం ఇడ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మహ్మద్ జాకీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడపెల్లి రవీందర్, మోలుగూరి రమేష్,దుద్దుల పరుష రాములు, దుద్దుల సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య,మహ్మద్ రసూల్,మాజీ సర్పంచ్ చింత సోమయ్య గ్రామస్తులున్నారు.

సిపిఎం జిల్లా తరగతులను విజయవంతం చేయాలి

చౌటుప్పల్, విశాలభారతి : మున్సిపల్ కేంద్రంలోని సిపిఎం పట్టణ కమిటీ సమావేశం ఆకుల ధర్మయ్య అధ్యక్షతన ఆ పార్టీ కార్యాలయములో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ మాట్లాడుతూ ఈనెల 15,16 తేదీలలో భువనగిరి పట్టణంలో జరుగు సిపిఎం పార్టీ జిల్లా క్లాసులకు జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మున్సిపల్ కమిటీ సభ్యులు కార్యదర్శి వర్గ సభ్యులు శాఖ కార్యదర్శి తప్పకుండా రెండు రోజులు జరిగే క్లాసులకు హాజరుకావాలని రాబోయే కాలంలో ఎన్నికలు పార్టీ నిర్మాణం పై జరిగే క్లాసులకు ప్రాధాన్యత ఇచ్చి చౌటుప్పల్ మరియు మున్సిపల్ నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అన్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రాలు విడుదల చేశారు.

CPI(M)
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

కౌలు రైతులకు భరోసా కల్పించాలి

పాలకీడు, విశాలభారతి : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను తో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. గత శాసనసభ ఎన్నికల్లోనూ, పార్లమెంటు ఎన్నికల్లోనూ కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు రైతు ప్రయోజనాల కొరకు చేసిన అన్ని వాగ్దానాలు అమలు చేసేందుకు చిత్తశుద్ధి తో కృషి చేయాలని, ముఖ్యంగా పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ సౌకర్యం అమలు చేయాలని రైతు బంధు పథకాన్ని కౌలు రైతులకు కూడా కల్పించాలని, దేవాలయ భూములు కౌలు చేసే రైతాంగాన్ని గమనంలో ఉంచుకొని వారి సంక్షేమ కోసం పాటుపడాలని, సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రధానంగా డిమాండ్ చేశారు.

20న తెల్లాపూర్ మున్సిపల్ భవనం ప్రారంభోత్సవం

▶▶ మంత్రి దామోదర్ ను ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్, మున్సిపల్ పాలకవర్గం

పటాన్ చెరు(రామచంద్రపురం),విశాలభారతి : ఈ నెల 20వ తేదీన నిర్వహించ తలపెట్టిన తెల్లాపూర్ మున్సిపల్ పరిపాలన భవనం ప్రారంభోత్సవానికి హాజరుకావాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు ఆహ్వానించారు. సోమవారం సాయంత్రం హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఎమ్మెల్యే జిఎంఆర్ నేతృత్వంలో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు మంత్రి దామోదర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ఆధునిక వసతులతో..విశాల ప్రాంగణంలో.. పరిపాలనకు అనుగుణంగా మున్సిపల్ భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీన మున్సిపల్ భవనం ప్రారంభోత్సవంతో పాటు గద్దర్ ఆడిటోరియం నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమలను మంత్రి దామోదర చేతుల మీదుగా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా జెడ్పి సర్వసభ్య సమావేశం

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా ప్రజా పరిషత్, రంగారెడ్డి జిల్లా
సర్వసభ్య సమావేశం
11-06-2024

- గడచిన ఐదు సంవత్సరాలలో జరిగిన పనులపై సుదీర్ఘంగా చర్చలు
- విద్య, వైద్యం , ఆరోగ్యం, వ్యవసాయం పై కీలక సూచనలు
- వర్షాకాలంలో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచనలు
- చివరి సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి : రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అనితా హరినాథ్ రెడ్డిమాట్లాడుతూ ఈ సర్వసభ్య సమావేశం చివరిదని, గడచిన ఐదు సంవత్సరాలు సమీక్షలు సుదీర్ఘంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు. ప్రజల సమస్యల పై పోరాడటం, తీర్మానాలను చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఎంపిడివోలు/ నోడల్ అధికారులతో సమస్యల పై చర్చించి పరిష్కారించడం జరిగిందని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలు సహకరించిన జెడ్పీటీసీలు, ఎంపిపిలు, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్షిస్తూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సంబంధిత సిబ్బంది లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఖచ్చితంగా డాక్టర్లు మరియు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రతి ఆసుపత్రిలో కావలసిన సదుపాయాలు ఉండేలా చూసుకోవాలి అని సభ్యులు అధికారులను కోరారు. డాక్టర్ల డిప్యూటేషన్లను రద్దు చేస్తూ తీర్మానం చేయాలని సభ్యులు కోరగా జిల్లా కలెక్టర్ శశాంక స్పందిస్తూ డిప్యూటేషన్ లు శాఖ పరమైన నిర్ణయమని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఖచ్చితంగా డాక్టర్లు, సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రతి ఆసుపత్రిలో కావలసిన సదుపాయాలు ఉండేలా చూస్తామని తెలిపారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ పై సమీక్షిస్తూ జిల్లాలోని ప్రభుత్వపాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, నీటి సౌకర్యం, స్కావెంజర్ లను నియమించాలని సభ్యులు కోరారు. అందుకు అధికారులు స్పందిస్తూ ఉపాధ్యాయుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని, సౌకర్యాలు కల్పిస్తామని , పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ శాఖ పై సమీక్షిస్తూ రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులతో ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని సభ్యులు కోరగా అందుకు జిల్లా వ్యవసాయశాఖ అధికారి స్పందిస్తూ పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు అందరూ కలిసి తనిఖీలు నిర్వహించి పర్యవేక్షించడం జరుగుతుందని వివరించారు. విద్యుత్ శాఖ పై సమీక్షలో భాగంగా గాలివానలకు విద్యుత్ పోవడం జరుగుతుందని, సంబంధిత ఎఈలు, లైన్ మెన్లు స్పందించడం లేదని, పాత స్తంభాలు తొలగించాలని, కిందకు వేళ్ళాడుతున్న వైర్లను సరి చేయాలి అని, రానున్నది వర్షాకాలంలో జిల్లాలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను సభ్యులు కోరగా, తప్పకుండా పరిష్కారిస్తామని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, డిప్యూటీ సీఈవో రంగారావు, కో-ఆప్షన్ సభ్యులు, జెడ్పీటీసీలు ఎంపిపిలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న చంద్రబాబు అభిమాని

- దేప శ్యాంసుందర్ ముదిరాజ్

చౌటుప్పల్, విశాలభారతి : మండలంలోని దండు మల్కాపూర్ గ్రామంలోని శ్రీ ఆంధోళ్ మైసమ్మ దేవాలయంలో నారా చంద్రబాబు నాయుడు వీరాభిమాని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా విజయం.సాధించి నాల్గవ సారి ముఖ్య మంత్రి అవుతున్న నేపథ్యంలో శ్యాంసుందర్ శ్రీ ఆంధోళ్ మైసమ్మ దేవాలయంలో నూటొక్క కొబ్బరికాయలు కొట్టి మొక్కును చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో అర్చకులచే నారా చంద్రబాబు నాయుడి కుటుంబ పేరు మీద అర్చన చెయ్యించారు. అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ ముందుగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు కు ధన్యవాదాలు తెలిపారు. దేశాన్ని పాలించే వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు కావడం తెలుగుప్రజలకు చాలా అభినందనీయం అని కోనియడారు. అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రల ముఖ్యమంత్రులు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆ మైసమ్మ తల్లిని ముక్కకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారా నందమూరి అభిమానులు దేప నాగేష్, మునుకుంట్ల నర్సింహ్మా,బుర్ర ముత్యాలు,పబ్బు శ్రీనివాస్,యండి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్య దిశగా అడుగులు వేస్తున్న శ్రీ గణేష్

- మంత్రి పొన్నం ప్రభాకర్ తో శ్రీగణేష్ భేటీ

విశాలభారతి,కంటోన్మెంట్ : కంటోన్మెంట్ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కారం చేసేందుకు ఈ గణేష్ ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా స్థానిక వార్డులో బోర్వెల్ పనులకు శంకుస్థాపన చేసి స్థానిక ప్రజల నీటి ఎతడిని తీర్చేందుకు బోర్ వేయించారు. ఉప ఎన్నికల్లో గెలిచిన ఆయన తొలిసారిగా ప్రజా సమస్యల పై దృష్టి సాధించిన ఆయన ఒక్కో అడుగు ముందుకు వేస్తూ సాగుతున్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం ఆయా అవార్డుల్లో ఉన్న సమస్యలపై అవగాహన తొలిసారిగా బోర్వెల్ పనులకు శ్రీకారం చుట్టి ప్రజల్లో నిలిచారు. ఎమ్మెల్యేగా ఎన్నికకు ముందు నుండే ప్రజా సమస్యలపై, నియోజకవర్గం లో ఉన్న ప్రజలు వాటిపై పూర్తి అవగాహన ఉంది.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగాగా కలిసిన శ్రీగణేష్

ఉప ఎన్నికల్లో గెలుపొందిన ఆయన తొలిసారిగా సచివాలయం లో అడుగుపెట్టారు. మంత్రి జిల్లా ఇన్చార్జి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేగా తన కళ నెరవేరడంతో సంతోషంలో ఉన్న శ్రీ గణేష్ కు పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కారం చేసి, ప్రజల చేత కాంగ్రెస్ పార్టీకి మంచి వచ్చేలా కృషి చేయాలని మంత్రి పొన్నం కు విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని, నియోజకవర్గంలో ఉన్న ప్రతి సమస్యను త్వరగా పూర్తిచేసి ప్రజల మన్ననలు పొందుతామని శ్రీ గణేష్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ తో పాటు స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిట్ పై సిబిఐ ఎంక్వయిరీ దర్యాప్తు చేయాలి

సికింద్రాబాద్, విశాలభారతి : ఒకే సెంటర్ లో సీరియల్ గా ఆరుగురు విద్యార్థులకు ర్యాంక్ రావడం పేపర్ లీకేజికి నిదర్శమని అదే సెంటర్లో మరో ఇద్దరికి 719, 718 మార్కులు రావడం విద్యార్థుల్లోకానికి పేపర్ లీకేజ్ అయిందని స్పష్టంగా అర్థమవుతుంది ఓయూ ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు మేడి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఓయూలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. 2016 నుంచి 2023 వరకు జరిగిన నీట్ పరీక్షలు టాప్ పది మందిలో ఒకరు లేదా ఇద్దరు ఉండేవారు కానీ ఈసారి 67 మంది ఉండడం గమనార్హం అన్నారు. తక్షణమే నిట్ పై సిబిఐ ఎంక్వయిరీ దర్యాప్తు చేయాలి దానితోపాటు సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూరచందన రెడ్డి, ఎన్ఎస్ యుఐ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ వినయ్ ఓయూ వర్కింగ్ ప్రెసిడెంట్ వికాస్, వైస్ ప్రెసిడెంట్ సాయి ఓంకార్ గౌడ్, సురేష్ ,పవన్, రవి ,మరియు నీట్ అభ్యర్థులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో కూడిన ‘భారీ వర్షం’

- హైదరాబాద్ ,ఇబ్రహీంపట్నం రాకపోకలకు తీవ్ర అంతరాయం
- వర్షపు నీటితో రోడ్లు జలమయం
- ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి : ఆదిభట్ల , మన్నెగూడ , బొంగులూరు మంగళ్ పల్లి లలో మంగళవారం సాయంత్రం సమయంలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం దాదాపు గంటన్నరకు పైగా కురిసింది. గాలుల తీవ్రతకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. మూడు వారాలుగా విపరీతమైన వేడి గాలులు, పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షం కారణంగా వాతావరణం ఒక్క సారిగా చల్లబడింది. ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు చల్లబడ్డ వాతావరణం ఉపశమనం కలిగించింది. వర్షపు నీటితో రహదారులని జలమయం అయ్యాయి. దీంతో హైదరాబాదు , ఇబ్రహీంపట్నం రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు ఇబ్బంద్ది పడ్డారు. గంట పాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తరువాత యథావిధిగా రాకపోకలు సాగాయి.

నూతన చట్టాలపై కొనసాగిన పోలీసు శిక్షణ

- హాజరైన 90 మంది పోలీసులు

సూర్యాపేట, విశాలభారతి : భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం, భారతీయ న్యాయ సంహిత నూతన చట్టాలు 2023 పై ప్రతిఒక్కరికి పోలీసు శిక్షణ ఇవ్వడంలో భాగంగా జిల్లా ఎస్ పి కార్యాలయంలో మంగళవారం రెండవ రోజు శిక్షణ శిభిరం నిర్వహించారు. సీనియర్ అడ్వకేట్, డిటెక్టివ్ ట్రైనింగ్ సెంటర్ అధ్యాపకులు డా.సాంబ మూర్తి చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై పూర్తి అవగాహన, నైపుణ్యం ఉంటేనే వాటి అమలు సాధ్యం మని, కోర్టుల్లో కూడా కేసులను గెలవచ్చు అని, నేరస్తులకు శిక్షలు అమలు చేయడం సాధ్యం అవుతుందని ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ అన్నారు.

కరెంటు వచ్చేలా చూడాలి

దేవరుప్పుల, విశాలభారతి : రాంబోజి గూడెంలో కరెంట్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి నారు మడికి నీళ్ల అందకపోవడంతో రాంబోజి గూడెం వాగులో చెక్ డ్యాం నుండి ఇసుక తరిస్తున్నారని నిన్న కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయగా వాగును సందర్శించడానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ తో రైతు విన్నవించుకున్నారు. తక్షణమే ఫోన్లో సంబంధిత అధికారులతో మాట్లాడి సాయంత్రంలోగా కరెంటు వచ్చేలా చూడాలని అధికారులను అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు.

టెస్కాబ్ వైస్ చైర్మన్ కు అభినందనల వెల్లువ



తుర్కయంజాల్, విశాలభారతి : తెలంగాణ రాష్ట్ర కేంద్ర సహకార బ్యాంకు (టెస్కాబ్) నూతన వైస్ చైర్మన్ గా ఎన్నికైన కొత్తకుర్మ సత్తయ్యకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తుర్కయంజాల్ లోని సత్తయ్య నివాసానికి పలువురు ప్రముఖులు వచ్చి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్తయ్యను కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, మేతరి దర్శన్, గుండా ధనరాజ్, బీ ఆర్ ఎస్ నాయకులు చెవుల దశరథ, జొన్నాడ సుదర్శన్ రెడ్డి, మేతరి అశోక్, బొడ్డు శ్రీనివాస్, కొమ్మని దయానంద్ తదితరులు ఉన్నారు.

పోగొట్టుకున్న బంగారం అప్పగింత

ఇబ్రహీంపట్నం,విశాలభారతి : పోగొట్టుకున్న మూడు తులాల బంగారం గొలుసు , చెవి కమ్మలను తిరిగి బాధితురాలికి అప్పగించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బి.యన్ రెడ్డి కి చెందిన చిన్నముల ఉష ఈ నెల 11న తన వద్ద ఉన్న బంగారు గొలుసు, చెవి కమ్మలు మూడు తులాలు విరిగిపోగా వాటిని బాగు చేయించుటకు ఇబ్రహీంపట్నంలోని ఓ జ్యువెల్లరి దుకాణం వద్దకు వెళ్తుండగా బంగరు అభరణాలు మంచాల రోడ్డు మార్గంలో పోగొట్టుకున్నారు. దీంతో ఆమె ఇబ్రహీంపట్నం పోలీస్ లను ఆశ్రయించారు. బాధితురాలి ఫిర్యాదుకు స్పందించిన పోలీసులు సిసీటీవి పుటేజ్ ఆధారంగా బంగారు గొలుసులను రికవరి చేసి బాధితురాలి భర్తకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీను, రాజు పాల్గొన్నారు. పోలీసులకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.

తలసాని శంకర్ యాదవ్‌కు.. కేటీఆర్ నివాళి

బన్సిలాల్ పేట స్మశాన వాటికలో అంత్యక్రియలు

విశాలభారతి,కంటోన్మెంట్ : మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ అంత్యక్రియలు మంగళవారం వేలాదిమంది సమక్షంలో జరిగాయి. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తెల్లవారు జామున మరణించగా మంగళవారం నాడు కుటుంబ సభ్యులు బన్సీలాల్ పేట లోని గ్రేవ్ యార్డ్ లో అంత్యక్రియలు నిర్వహించారు. తన అన్న పార్థీవ దేహాన్ని చూసి పలు మార్లు కన్నీటి పర్యంతమైనారు, అది చూసిన వారు సైతం కంట నీరు పెట్టారు. వెస్ట్ మారేడ్ పల్లిలోని రాధికా కాలనీలో గల శంకర్ యాదవ్ నివాసం వద్ద నుండి ప్రారంభమైన అంతిమయాత్రలో కుటుంబ సభ్యులు, బందువులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు అధికారులు వేలాది సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. రాధికా కాలనీ నుండి ప్రారంభమైన అంతిమ యాత్ర %వీజూ%, క్లాక్ టవర్, మోండా మార్కెట్, బండి మెట్, సిటీ లైట్ హెూటల్, జబ్బార్ కాంప్లెక్స్ మీదుగా బన్సీ లాల్ పేట గ్రేవ్ యార్డ్ కు చేరుకొన్న అనంతరం సాంప్రదాయ పద్దతిలో శంకర్ యాదవ్ అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు వ్యాపారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు పలు ప్రధాన కూడళ్ళ వద్ద శంకర్ యాదవ్ చిత్రపటాలను ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. అంతిమయాత్ర మోండా మార్కెట్ కు చేరుకున్న సమయంలో మోండా మార్కెట్ లోని పలువురు వ్యాపారులు, మహిళలు శంకర్ యాదవ్ కు నివాళులు అర్పించారు. తమకు అన్ని వేళలా అండగా ఉండే శంకర్ అన్న మరణించాడనే వార్తను నమ్మలేకపోతున్నామని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎదుట కన్నీటి పర్యంతమైనారు.

శంకర్ యాదవ్ కు నివాళులు అర్పించిన ప్రముఖులు

అంతిమయాత్రకు ముందు రాధికా కాలనీలోని నివాసంలో తలసాని శంకర్ యాదవ్ పార్థీవ దేహానికి పలువురు నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, వివేక్, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.హన్మంతరావు, బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసాని జ్ఞాజేశ్వర్ ముదిరాజ్ తదితరులు శంకర్ యాదవ్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాడ సంతాపం, సానుభూతిని తెలిపారు.

అంతిమయాత్రలో పాల్గొన్న కేటీఆర్

తలసాని శంకర్ యాదవ్ అంతిమయాత్రలో పలువురు ప్రముఖులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ బన్సీలాల్ పేట గ్రేవ్ యార్డ్ వరకు సాగిన అంతిమయాత్రలో పాల్గొని శంకర్ యాదవ్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించి మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను పరామర్శించారు. అంతిమయాత్రలో కే టీ ఆర్ తో పాటు మాజీమంత్రులు జగదీశ్వర్ రెడ్డి, మహమూద్ అలీ, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, మాజీ కార్పోరేషన్ చైర్మన్ లు ఎర్రోల్ల శ్రీనివాస్, అనిల్ కుమార్ కూర్మాచలం, చిరుమళ్ళ రాకేశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్వే సత్యనారాయణ, రోహన్ రెడ్డి, పలువురు కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించి తమ ప్రగాడ సంతాపం, సానుభూతిని తెలిపారు.

క్రీడలతో దేహదారుఢ్యం ,శారీరక పటుత్వం

జోరుగా శారీరక దేహ దారుణ్య సామర్థ్య పరీక్షలు

పీసెట్ కన్వీనర్ ప్రో.రాజేష్ కుమార్

TG PECET-2024

సికింద్రాబాద్, విశాలభారతి : క్రీడలతో దేహదారుద్యం, శారీరక పటుత్వం లభిస్తాయని ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పీ సెట్) కన్వీనర్ రాజేష్ కుమార్ అన్నారు. శాతవాహన యూనివర్సిటీ మైదానంలో మంగళవారం ఉదయం తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ను రెండవ రోజు ప్రారంభించి ఆయన మాట్లాడారు. గతంతో పోలిస్తే పీ సెట్ అభ్యర్థులు శారీరక సామర్థ్య పరీక్షలలో మంచి ప్రతిభ చాటుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 18 ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలు ఉన్నాయన్నారు. రెండవ రోజు మొత్తం 470 మంది అభ్యర్థులు శారీరక సామర్థ్య పరీక్షలలో పాల్గొన్నారు అన్నారు. అనంతరం హాజరైన అభ్యర్థులకు 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ , షాట్ పుట్, హై జంప్ లతోపాటు కోకో, కబడ్డీ ,వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాట్మెంటన్, ఫుట్బాల్ ,బాస్కెట్బాల్, క్రికెట్ తదితర క్రీడాంశాలలో నైపుణ్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పిడి జె ప్రభాకర్ రావు శాతవాహన యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ నిజాముద్దీన్ మునవర్, శాతవాహన యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్, పీడీలు శ్రీధర్ రావు, నాగేశ్వరరావు , బాలరాజు,పన్యాల శ్రీనాథ్ రెడ్డి, ఏ రవీందర్, అంతర్జాతీయ కోకో క్రీడాకారుడు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

మన్సూన్ ఎమర్జెన్సీ టీం అప్రమత్తంగా ఉండాలి

వాటర్ లాగింగ్ పాయింట్లపై స్పెషల్ ఫోకస్

మూడు ఎమర్జెన్సీ బృందాల ఏర్పాటు

పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి,విశాలభారతి : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మాన్సూన్ టీమ్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమీషనర్ త్రిలేశ్వర్ రావు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదలతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు 3 షిఫ్ట్ ల్లో పనిచేయుటకు 3మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ లను ఏర్పాటు చేశారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చోట సూచిక బోర్డులు, ఓపెన్ నాలాల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లు, కల్వర్టులు,డ్రైనేజి, కాలువలలో పూడికలు తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలన్నారు. అధికారులు అందరు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి, ఏఈ బిక్షపతి, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నార్రు.

సాయన్న కేటాయించిన నిధులతో బోర్ ప్రారంభించిన నివేదిత

విశాలభారతి,కంటోన్మెంట్ : సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఐదో వార్డ్ పరిధిలోని బాలాజీ కాలనీలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత సాయన్న పర్యటించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న నిధులతో ఏర్పాటు చేసిన బోర్ వెల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఎలక్షన్ కోడ్ వల్ల నిలిచిపోయిన బోర్ వెల్ ప్రారంభోత్సవం, జరగడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మెల్యేగా సాయన్న ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఐదో వార్డ్ ప్రజలు గుర్తు చేసుకున్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని నివేదిత సాయన్న తెలిపారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న మన మధ్య లేకపోయినప్పటికీ... ఆయన చేసిన అభివృద్ధి పనులు మాత్రం కంటోన్మెంట్ లోని ప్రతి వార్డులో ఇప్పటికీ కనిపించడం గర్వకారణం అన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న నిధులతో ఇప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతుండడం గొప్ప విషయమని నివేదిత సాయన్న వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు అశోక్, విఠల్, బాలకృష్ణ, భిక్షపతి, 5వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు రావుల సతీష్, శ్రీను, రవి, సురేందర్, గిరి, కిషోర్, నవీన్, టింకు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ,అండగా ఉంటామని హామీ

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఐదో వార్డ్ పరిధిలోని కాకాగూడాలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత సాయన్న పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సంజీవ్ కుటుంబాన్ని పరామర్శించారు. సంజీవ్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని నివేదిత సాయన్న భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో స్థానిక బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కిరణ్, సీనియర్ నాయకులు రావుల సతీష్, భాస్కర్ ముదిరాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

చౌటుప్పల్, విశాలభారతి : పట్టణ కేంద్రంలోని ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ అధ్యక్షుడు తూర్పు సాయి గౌడ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామి గారిపై నిన్న జరిగిన దాడిని ఖండిస్తూ మండల కేంద్రంలోని నల్ల బ్యాడ్జీలతో జాతీయ రహదారిపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తోర్పునూరి సాయిలు గౌడ్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ పై ఇలాంటి దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి, అదేవిధంగా ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ లింగస్వామి కి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ ఫొటోగ్రఫీ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా అండగా నిలబడాలని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఫోటోగ్రాఫర్లందరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పటాన్ చెరు ట్రాఫిక్ సిఐ శ్రవణ్ కుమార్

పటాన్ చెరు,విశాలభారతి : వాహనదారులు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పటాన్ చెరు ట్రాఫిక్ సిఐ శ్రవణ్ కుమార్ కోరారు. మంగళవారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు బీరంగూడలో వాహన తనిఖీలు చేశామని చెప్పారు. బీరంగూడలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. సోమవారం వారాంతపు సొంత వద్ద ట్రాఫిక్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని సిఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. వాహన తనిఖీల్లో ఏఎస్ఐ రాజేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మోహన్ సింగ్, మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు సీజ్

ఇబ్రహీంపట్నం,విశాలభారతి : అక్రమంగా మట్టి తరలిస్తున్న 13 టిప్పర్లను ఇబ్రహీంపట్నం పోలీసులు మంగళవారం సీజ్ చేశారు. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. చింతపల్లి మండలం నల్లగొండ జిల్లా నుంచి ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగర కలాన్ వైపు అక్రమంగా టిప్పర్ల తో మట్టి ని తరలిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు టిప్పర్లను ఆపి పర్మిషన్ అడగగా ఎలాంటి పరిమితులు లేకపోవడంతో వాటిని సీజ్ చేసి మైనింగ్ డిపార్ట్మెంట్ హ్యాండోవర్ చేశామని సీఐ తెలిపారు. పర్మిషన్ లు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తప్పవని సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కూకట్ పల్లి, విశాలభారతి 124 డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని శ్రీ తులసి నగర్ లో సీసీ రోడ్ల కొరకు గతంలో రూ.లక్షల నిధులు మంజూరై, ఇప్పుడు నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను మంగళవారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, వెంకట్ నాయక్, సన్యాసిరావు, సంతోష్ బిరాదర్, శ్రీనివాస్ గౌడ్, జైపాల్, శివ, బసవరెడ్డి, సుందరం, బి.వేణు, రమేష్, శోభారాణి, నాగలక్ష్మి. జీహెచ్ఎంసి అధికారులు ఏఈ శ్రావణి, వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్, ఎంటమాల జీ సూపర్వైజర్ డి.నరసింహులు, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు చన్ను పాషా

కూకట్ పల్లి,విశాలభారతి : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలోని వడ్డెర బస్తీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 300 మందికి ఉచితంగా షుగర్, థైరాయిడ్, వంటి సాధారణ చికిత్సలు నిర్వహించుకున్నారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసాపేట పరిసర ప్రాంతాలలో ప్రతి వారానికి ఒక్కసారి వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఇప్పటి వరకు 7 ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించా మని, విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ ముస్సి , డాక్టర్ రజిత, ప్రవీణ్, శ్రీకాంత్ , రాకేష్ , సాయి, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్, పాండు ముదిరాజ్, ప్రవీణ్, టింకు తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం,
12.06. 2024
హైదరాబాద్

రవితేజ 75వ చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం

మాస్ మహారాజా రవితేజ ఎందరో ఔత్సాహిక దర్శకులకు, నటీనటులకు స్ఫూర్తి. తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్, మాస్ యాటిట్యూడ్, విలక్షణమైన డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. స్వయంకృషితో స్టార్ గా ఎదిగిన రవితేజ, యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారు. అలా యువ దర్శకులతో పని చేసి పలు బ్లాక్ బస్టర్ చిత్రాలను, గుర్తుండిపోయే పాత్రలను అందించారు. తెలుగు చిత్రసీమలో అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి రవితేజ 75వ చిత్రాన్ని ప్రొడక్షన్ నంబర్ 28 గా నిర్మిస్తోంది. యువ రచయిత భాను బోగవరపు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మాస్ మహారాజా రవితేజ పేరు వినగానే గుర్తొచ్చేది మాస్, కామెడీ. తనదైన మాస్ యాటిట్యూడ్, కామెడీ టైమింగ్ తోనే ఆయన ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు రవితేజ తన 75వ చిత్రంలో హాస్యంతో కూడిన మాస్ పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం వెల్లడించింది. వినోదంతో కూడిన పూర్తిస్థాయి మాస్ పాత్రలో రవితేజను చూడాలని అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంతో అభిమానుల కోరిక నెరవేరుతుందని చిత్ర బృందం హామీ ఇచ్చింది. బ్లాక్ బస్టర్ చిత్రం 'వాల్తేరు వీరయ్య'కి మాటల రచయితగా, మరో బ్లాక్ బస్టర్ 'సామజవరగమన'కు కథ, స్క్రీన్‌ప్లే రచయితగా పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు భాను బోగవరపు. నందమూరి బాలకృష్ణ కథనాయకుడిగా తెరకెక్కుతోన్న 'NBK109'కి సంభాషణలు అందిస్తున్నారు. ఇలా రచయితగా అనతి కాలంలోనే తనదైన ముద్ర వేసిన భాను బోగవరపు, ఇప్పుడు రవితేజ కెరీర్ లో ఓ మైలురాయి లాంటి ఈ చిత్రంతో దర్శకుడిగా మారుతున్నారు. ఈ చిత్రంతో అదిరిపోయే మాస్ ఎంటర్‌టైనర్‌ను అందించడానికి సిద్ధమవుతున్నారు. జూన్ 11వ తేదీన ఉదయం 07:29 గంటలకు పూజా కార్యక్రమంతో మేకర్స్ అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. ముహూర్తపు షాట్ కి శ్రీలీల క్లాప్ కొట్టగా, భాను బోగవరపు దర్శకత్వం వహించారు. నేటి నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

అంబానీ ఈవెంట్లో ఆలియా లుక్

బాలీవుడ్ లో రేర్ ఫ్యాషనిస్టాగా పాపులరైంది ఆలియా భట్. ఈ భామ స్టైల్ కంటెంట్ కి యూత్ లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇటీవల ఫ్రాన్స్‌లోని అనంత్ అంబానీ - రాధిక మర్చంట్ ల రెండవ ప్రీ-వెడ్డింగ్ వేడుకలలో అద్భుతంగా కనిపించారు. ఈవెంట్ కోసం ఆలియా ఎంపిక చేసుకున్న దుస్తులను ప్రఖ్యాత డిజైనర్ సభ్యసాచి ముఖర్జీ రూపొందించారు. అలియా ధరించిన సభ్యసాచి ప్యాంట్‌సూట్ ఆధునికత, సాంప్రదాయ హస్తకళల సంపూర్ణ సమ్మేళనం అని చెప్పాలి. జపనీస్ కాటన్, ఇండియన్ సిల్క్స్, రీసైకిల్డ్ నైలాన్, హ్యాండ్‌వాష్డ్ డెనిమ్ సహా ఫైన్ రిసార్ట్ వేర్ మెటీరియల్‌ల ప్రత్యేకమైన కలయికతో తయారు చేసిన ఈ దుస్తులు రిచ్ లుక్ ని తెచ్చాయి. ఈ తరహా మెటీరియల్ వినియోగం సభ్యసాచికే చెల్లింది. అతడి ఆలోచనల్లో స్థిరత్వం, నిబద్ధతను హైలైట్ చేయడమే కాకుండా మన్నికైన దుస్తుల ఎంపికను నిర్ధారిస్తుంది. ఇది వైబ్రెంట్ ప్రీ వెడ్డింగ్ వేడుకలకు సూటబుల్ డ్రెస్ అనడంలో సందేహం లేదు. ఈ ప్యాంట్‌సూట్‌ను ఆర్టిసానల్ హెరిటేజ్ ఎంబ్రాయిడరీ.. ఒరిజినల్ ప్రింట్స్‌తో అలంకరించారు. ది సబ్యసాచి ఆర్ట్ ఫౌండేషన్ రూపొందించిన కళాఖండంగా దీనిని చూడాలి. నేటితరం మెచ్చే ఫ్యాషన్ సెన్సిబిలిటీలతో దీనిని రూపొందించారు. ఎంబ్రాయిడరీలు సాంప్రదాయ భారతీయ హస్తకళను ప్రదర్శించాయి. అయితే ఈ డ్రెస్ పై ప్రింట్‌లు ఆధునిక ట్విస్ట్‌ను అద్దాయి. సబ్యసాచి సిగ్నేచర్ స్టైల్‌కి కచ్చితమైన ప్రతిరూపంగా నిలిచింది ఆలియా. అనంత్- రాధికల ప్రీవెడ్డింగ్ వేడుకలకు అలియా భట్ ప్రత్యేక ఆకర్షణగా నిలవడంలో సభ్యసాచి లుక్ డిజైన్ దే క్రెడిట్. ఆలియా ప్రస్తుతం వరుస చిత్రాల్లో నటిస్తోంది. అలియా తదుపరి `జిగ్రా` చిత్రంలో కనిపించనుంది. ఇందులో వేదాంగ్ రైనా కీలక నటుడు. కరణ్ జోహార్‌తో కలిసి ఆలియా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇది సెప్టెంబర్ 27న థియేటర్లలో విడుదల కానుంది. ప్రియాంక చోప్రా, కత్రినా కైఫ్‌లతో కలిసి ఫర్హాన్ అక్తర్ యొక్క జీ లే జరాలో కూడా అలియా నటించాల్సి ఉంది. ఈ సినిమా ఆగిపోలేదని ఇటీవల ప్రియాంక చోప్రా కన్ఫామ్ చేసింది. తన భర్త, రణబీర్ కపూర్ -విక్కీ కౌశల్‌తో కలిసి సంజయ్ లీలా భన్సాలీ `లవ్ అండ్ వార్`లో నటించనుంది. ఇవే కాకుండా YRF స్పై యూనివర్స్‌లో ఒక యాక్షన్ చిత్రంలోను నటించనుంది.

వైభవంగా అర్జున్ కుమార్తె వివాహం

యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య వివాహం నిన్న జూన్ 10 న చెన్నైలోని అంజనాసుత శ్రీ యోగాంజనేయస్వామి మందిరంలో వైభవంగా జరిగింది. ప్రముఖ తమిళ కమెడియన్ తంబి రామయ్య కుమారుడు ఉమాపతితో ఈ వివాహ వేడుక జరిగింది. జూన్ 7న హల్ది కార్యక్రమంతో ఈ పెళ్లి వేడుక ప్రారంభమై , జూన్ 8 సంగీత్ కార్యక్రమం జరుపుకుని, జూన్ 10 న ఉదయం 9 to 10 గంటల మధ్యలో సినీ ప్రముఖుల సమక్షం లో వైభవంగా వివాహమహోతవం జరిగింది. కాగా రిసెప్షన్ జూన్ 14 న చెన్నయ్ లీలా ప్యాలెస్ లో గ్రాండ్ గా జరగనుంది.

మృణాల్.. సో కూల్!!

టాలీవుడ్ సీతగా పాపులర్ అయ్యింది బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. తెలుగులో ఫస్ట్ మూవీ సీతారామం తో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తన అందం, అభినయంతో సీతామహాలక్ష్మి రోల్ లో అలరించి ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా టాలీవుడ్ మేకర్స్ దృష్టిలో పడింది. వరుస సినిమా ఆఫర్లు వస్తున్నా.. ఆచితూచి సెలెక్ట్ చేసుకుంది. నానితో హాయ్ నాన్న సినిమాలో నటించి మరోసారి మెప్పించింది. ఇక విజయ్ దేవరకొండ సరసన ఫ్యామిలీ స్టార్ లో యాక్ట్ చేసిన మృణాల్ ఠాకూర్.. హ్యాట్రిక్ హిట్ సాధిస్తుందని అంతా అనుకున్నారు. కానీ కుదరలేదు. ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్ డ్ రెస్పాన్స్ మాత్రమే దక్కించుకుంది. ఆ సినిమా తర్వాత తెలుగులో ఒక్క మూవీ కూడా అనౌన్స్ చేయలేదు మృణాల్. కానీ చిరంజీవి విశ్వంభరలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారని టాక్. అయితే ఈమధ్య రాఘవ లారెన్స్ అనౌన్స్ చేసిన కాంచన-4లో మృణాల్ యాక్ట్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. తన క్యారెక్టర్ ను డిజైన్ చేసిన తీరు నచ్చడంతో హారర్ కామెడీ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపించింది. కానీ ఆ వార్తలు నిజం కావని లారెన్స్ క్లారిటీ ఇచ్చారు. మరోవైపు, బాలీవుడ్ లో కూడా మంచి ఆఫర్లు అందుకుంటోంది. మూవీ రిజల్ట్ తో ఎలాంటి సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తోంది. ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే మృణాల్.. తన అందచందాలతో అలరిస్తుంటోంది. రకరకాల ఔట్ ఫిట్స్ లో సందడి చేస్తుంటోంది. అందాలు ఆరబోసి కుర్రాళ్ల హృదయాలను గెలుచుకుంటూ ఉంటోంది. లేటెస్ట్ గా ఇంగ్లీష్ మ్యాగ్ జైన్ The Peacock కవర్ పేజీపై ప్రత్యక్షమైంది. ఇంటర్వ్యూలో తన గోల్స్, కెరీర్ తదితర విషయాలను మృణాల్ పంచుకుందని మ్యాగ్ జైన్ నిర్వాహకులు తెలిపారు. ఆమె గురించి రాసుకొచ్చిన లాంగ్ నోట్ ఆకట్టుకుంటోంది. అయితే మ్యాగ్ జైన్ కవర్ పేజ్ పై గ్రే కలర్ డ్రెస్ లో తళుక్కుమంది మృణాల్. అమాయకపు చూపుతో ఫిదా చేస్తోంది.

జూన్ 26న 'రాయన్' థియేట్రికల్ రిలీజ్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్ గా తన 50వ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ కిషన్ మరో లీడ్ రోల్ లో నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ 'రాయన్'. కాళిదాస్ జయరామ్ మరో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్, సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ రాయన్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. జూన్ 26న ఈ చిత్రం థియేటర్స్ లో విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను గ్రాండ్ గా విడుదల చేయనుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్ లో ధనుష్ ఇంటెన్స్ పవర్ ఫుల్ లుక్ అదిరిపోయింది. ఫస్ట్‌క్లాస్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో హై టెక్నికల్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, అపర్ణ బాలమురళి, దుషార విజయన్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ఓం ప్రకాష్ కెమెరా హ్యాండిల్ చేస్తున్నారు. ప్రసన్న జికె ఎడిటర్ గా, జాకీ ప్రొడక్షన్ డిజైనర్‌గా, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.

షూటింగ్ పూర్తి చేసుకున్న 'దేవకీ నందన వాసుదేవ'

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ' లో మాస్, యాక్షన్‌ప్యాక్డ్ పాత్రలో కనిపించనున్నారు. గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రం డివైన్ ఎలిమెంట్స్ తో కూడిన ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం. 1గా ఎన్ఆర్ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలై టీజర్ గ్లింప్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకి బ్లాక్ బస్టర్ అల్బం ఇచ్చారు. ఇప్పటికే విడుదలైన ఏమయ్యిందే, జై బోలో సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరించి మంచి బజ్ ని క్రియేట్ చేశాయి. రసూల్ ఎల్లోర్‌తో పాటు ప్రసాద్ మూరెళ్ల ఈ చిత్రానికి డీవోపీగా పని చేస్తున్నారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్ తో చాలా గ్రాండ్ గా ఈ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.